

బడికి వచ్చాం

వేసవి సెలవులు ముగిశాయి. ఆటలు వదిలిపెట్టి.. పిల్లలు గురువారం బడిబాట పట్టారు. పాడ్యమి సెంటిమెంటుతో కొందరు.. వెంటనే రెండో శనివారం, ఆదివారం సెలవులు ఉండటంతో మరికొందరు ఆగిపోయారు. దీంతో తొలి రోజు 20 శాతం మాత్రమే హాజరు ఉంది. సోమవారం నుంచి పూర్తి స్థాయిలో బడికి రానున్నారు.

- వివరాలు 8లో -

టెన్త్ సప్లిమెంటరీ ఫలితాల్లో 20వ స్థానం

- బాలికలదే పైచేయి

తిరుపతి(విద్య), జూన్ 12(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి సప్లిమెంటరీ ఫలితాల్లో జిల్లా 20వ స్థానంలో నిలిచింది. 70.95 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా నుంచి మొత్తం 5,442 మంది విద్యార్థులు హాజరుకాగా 3,861 మంది ఉత్తీర్ణులయ్యారు. 1,581 మంది ఫెయిల్ అయ్యారు. కాగా, సప్లిమెంటరీ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 3,388 మంది పరీక్షలు రాయగా 2,340 మంది ఉత్తీర్ణులై 74.05 ఉత్తీర్ణతా శాతాన్ని నమోదు చేశారు. 2,054 మంది బాలురు హాజరుకాగా 1,521 మంది ఉత్తీర్ణులై 69.07 ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసి బాలికలకంటే వెనుకబడ్డారు.

విజయోత్సవ ర్యాలీ

అరాచక పాలన అంతమై.. సుపరిపాలన మొదలై.. ఏడాది అయిందంటూ గూడూరులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసి టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. ర్యాలీ పొడవునా పసుపు జెండాలు రెపరెపలాడాయి. ఇక, జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతలు కేకుల్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. శ్రీకాళహస్తి, తిరుమల తదితర ఆలయాల వద్ద టెంకాయలు కొట్టారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడే సీఎం చంద్రబాబుకు భగవంతుడి ఆశీర్వాదాలు అందాలని మొక్కుకున్నారు. ఇంకొన్ని చోట్ల మొక్కలు నాటారు.

- గూడూరు, ఆంధ్రజ్యోతి




ఆస్పత్రి రోడ్డులో సాగుతున్న ర్యాలీ



తిరుమల, ఆంధ్రజ్యోతి

హిందువులకు ఆరాధ్యదైవం కొలువుండే తిరుమలను కూడా ఐదేళ్లు భ్రష్టు పట్టించారు. భక్తి క్షేత్రాన్ని రాజకీయ ప్రయోజనాలకు అడ్డంగా వాడేశారు. గుంపులతో దర్శనాలకు వచ్చి సామాన్య భక్తులకు క్యూలైన్లలో చుక్కలు చూపించారు. దర్శనాలు.. కాటేజీలు.. అన్నింటా బ్లాకువీరులు పెరిగిపోయారు. బోర్డు సభ్యులే దుకాణాలు తెరిచారనే విమర్శలు ఎదుర్కొన్నారు. రాజకీయ ప్రసంగాలకు ఆలయ పరిసరాలను వేదికగా మలచుకున్నారు. చివరికి భక్తులకు ఇష్టమైన లడ్డూనే కల్తీ నెయ్యితో చేసి మచ్చ తెచ్చారు. ఆర్గానిక్ పేరుతో అన్నప్రసాదాలను రుచి కోల్పోయేలా చేశారు. తిరుపతి అభివృద్ధి అంటూ నమ్మబలికి కమీషన్ల కోసం వందల కోట్ల టీటీడీ నిధులను అనవసర నిర్మాణాలకు మళ్లించారు. ఐదుకళ్లూ, ప్రజలలాగే మౌనంగా ఉన్న స్వామి.. ఆ తర్వాత లెక్క తేల్చేశారు. తనకే ఎగనామం పెట్టిన దొంగభక్తులను రెండు నామాల సంఖ్యకే పరిమితం చేశారు. 2024 జూన్ 12న అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఈ పెనుసవాళ్లను స్వీకరించింది. తిరుమల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. భక్తులకూ భగవంతుడికీ నడుమ దూరం తగ్గించింది. ఏడాది కాలంలో తిరుమలలో జరిగిన మార్పుల సమాహారం ఇది...

భక్తులకూ భగవంతుడికీ నడుమ తగ్గిన దూరం




కీలక నిర్ణయాలు..

కూటమి ప్రభుత్వంలో గతేడాది నవంబరు 6న బీఆర్ నాయుడు సారథ్యంలో టీటీడీ కొత్త ధర్మకర్తల మండలి ఏర్పాటయ్యాక అనేక మార్పులు జరిగాయి.

- తిరుమల కొండపై రాజకీయ ప్రసంగాలకు బ్రేక్ పడింది. ఉల్లంఘిస్తే కేసులు పెట్టేలా తీర్మానం చేశారు.
- జగన్ జమానాలో నిబంధనలతో నిమిత్తం లేకుండా యదేచ్ఛగా నిర్మాణాలు సాగించిన శారద మఠం లీజును రద్దు చేశారు.
- అన్యమత ఉద్యోగులను తిరుమల నుంచి పంపేలా నిర్ణయం తీసుకున్నారు.
- గత ప్రభుత్వంలో టూరిజం కోటా పేరుతో దర్శనాల వ్యాపారం సాగుతోందని గుర్తించి, దానిని రద్దు చేశారు.
- తిరుపతి, తిరుమల స్థానికులకు దర్శనం విధానాన్ని తిరిగి అమలుచేస్తున్నారు.
- టీటీడీ సేవలపై భక్తుల అభిప్రాయ సేకరణ కోసం 'ఫీడ్‌బ్యాక్ సిస్టమ్'ను తీసుకువచ్చారు.
- తిరుమలలోని అతిథిగృహాలకు దాతల సొంతపేర్లను తొలగించి, ఆధ్యాత్మిక, దేవుళ్ల పేర్లు మాత్రమే ఉండేలా నిర్ణయం తీసుకున్నారు.
- ప్రతి రాష్ట్ర రాజధానిలోనూ శ్రీవారి ఆలయం నిర్మించాలని తీర్మానించారు.
- అలిపిరిలో ప్రయివేటు నిర్మాణాలు ఉండరాదంటూ ఆ భూములకు ప్రత్యామ్నాయ స్థలాను కేటాయించేలా టీటీడీ నిర్ణయం తీసుకుంది.

లడ్డూకి రుచి వచ్చిందోచ్!



తిరుమల లడ్డూకి పూర్వపు రుచీ, శుచీ మళ్లీ వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు తిరుమల లడ్డూ మీద దృష్టి పెట్టారు. జగన్ జమానాలో టీటీడీని ఏలిన ఆయన అనుంగులు, శ్రీవారి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూని కూడా భ్రష్టు పట్టించేశారు. రూపమూ రుచీ కూడా పోయాయి. గిల్లుడుకు గురై లడ్డూ సైజు తగ్గిపోయేది. తిరుమల లడ్డూకి దశాబ్దాలుగా వారసత్వంగా వస్తున్న పరిమళం కూడా మాయమైపోయింది. అసలు ఇది తిరుపతి లడ్డేనా అనే అనుమానం కలిగేలా మారిపోయింది. అందుకు కారణం లడ్డూ తయారీకి వాడుతున్నది కల్తీ నెయ్యి కావడం అని తేలింది. అసలు అది నెయ్యే కాదనీ, జంతుకొవ్వు అవశేషాలున్నాయని తేలడంతో సకల భక్త ప్రపంచాన్నీ ఆందోళనకు గురైంది. కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. సుప్రీంకోర్టు జోక్యంతో సీబీఐ ప్రత్యేక దర్యాప్తు బృందం రంగంలోకి దిగింది. కల్తీ నెయ్యిని సరఫరా చేసిన కొన్ని సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. కొందరిని అరెస్ట్ చేయడంతో పాటు మరికొందరిని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలోస్వచ్ఛమైన నెయ్యితోనే లడ్డూలను తయారు చేయడం తిరిగి మొదలుపెట్టారు. దీంతో ఒకప్పటి వాసన తిరిగి వచ్చింది. గతంలో పోలిస్తే ప్రస్తుతం లడ్డూల రుచి చాలా బాగుందని వీఐపీల నుంచి సాధారణ భక్తుల వరకు ప్రసంశలు కురిపిస్తున్నారు. అలాగే నెయ్యిని పూర్తిస్థాయిలో పరీక్షించేలా తిరుమల ల్యాబ్‌లో 'గ్యాస్ క్రోమోటోగ్రాఫీ(జీసీ), హైపెర్ఫామెన్స్ లిక్విడ్ క్రోమోటోగ్రాఫీ' అనే రెండు అత్యధునిక పరికరాలను అమర్చారు.



గతంలో తిరుపతి లడ్డూ ఉన్న చోట నెయ్యితో కూడిన సువాసన గుభాళించేది. అది పోయింది. రెండుమూడు రోజులకే పాడయ్యేవి. ఇప్పుడు లడ్డూకి తిరిగి పాత రుచి, వాసన వచ్చాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉంటున్నాయి. లడ్డూ పట్టుకుంటే నెయ్యి చేతికి అంటుతోంది.

- మురళీకృష్ణ, గుంటూరు



దర్శనం ఉంటేనే వసతి

తిరుమలలో ప్రశాంతంగా ఒకరోజు గడపాలంటే గతంలో కుదిరేది కాదు. వైసీపీ పాలనలో రెకమండేషన్ ఉంటేనే వసతి దొరికేది. బ్లాక్ వ్యాపారం విచ్చలవిడిగా సాగేది. మఠాలు కూడా లాడ్జీల్లా మారిపోయి డబ్బు చేసుకునేవి. ఈ ఏడాదిలో వసతి పొందే పద్ధతుల్లో అనేక మార్పులు జరిగాయి. నకిలీ ఆధార్‌లతో గదులను బ్లాక్‌లో అమ్ముతున్న మఠాలను గుర్తించి కేసులు పెట్టారు.



దర్శనం టికెట్ లేదా టోకెన్ ఉన్నవారికే ఇప్పుడు తిరుమలలో వసతి దొరుకుతోంది. గది తీసుకున్న వారే ఖాళీచేయాలనే నిబంధన పెట్టారు. ముఖగుర్తింపును ప్రవేశపెట్టడంతో బ్లాకువీరులకు గండిపడింది. ఖాళీ అయ్యేదాకా కొంత వేచి ఉండాల్సి వస్తోంది కానీ ఇప్పుడు తిరుమలలో వసతి దొరుకుతోందనే అభిప్రాయం భక్తుల్లో కలుగుతోంది.

మారిన అన్నప్రసాదాలు



ఇప్పుడు ఇంట్లో తింటున్న భావన కలుగుతోంది. గతంలో అన్నం గట్టిగా ఉండేది. స్వామి ప్రసాదం కావడంతో తప్పు పట్టకూడదని ఓ రెండు ముద్దలు తినేసి వెళ్లిపోయేవాళ్లం. ఇప్పుడు సాంబారు, రసం, చెట్నీ.. అన్నీ రుచిగా ఉన్నాయి. వడ కూడా పెడుతున్నారు. స్వామి దర్శనం చేసుకున్నంత తృప్తిగా తింటున్నాం.

- శిరీష, వైజాగ్



శ్రీవారి అన్నప్రసాదాల నాణ్యతలోనూ ఏడాదిలో చాలా మార్పులు వచ్చాయి. వైసీపీ పాలకమండళ్ల కాలంలో దీనిపై వచ్చిన విమర్శలు అన్నీఇన్నీ కావు. 'అసలు ఇది అన్నమేనా, ఎలా తినాలి. మనుషులమా, పసువులమా. కమీషన్లు తీసుకుని చెత్త భోజనం పెడుతున్నారు. మీ ఇంట్లో కూడా ఇలాంటి అన్నమే తింటారా, ఆకలితోనే లేచేశాం' అంటూ అన్నప్రసాదాలపై తీవ్ర ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో ఆర్గానిక్ నైవేద్యం అంటూ రుచి, నాణ్యతలేని అన్నప్రసాదాలను పెట్టేవారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ఈవో, అదనపు ఈవోలు దీనిమీద శ్రద్ధ పెట్టారు. బియ్యం సరఫరా చేసే మిల్లర్లతో పాటు కూరగాయలు సరఫరా చేసే రైతులతో వరుస సమీక్షలు నిర్వహించారు. నాణ్యమైన బియ్యం, కూరగాయలు, ముడిసరులకు వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు పూర్వపు పద్ధతులనే అనుసరిస్తంన్నారు. దీంతో ప్రస్తుతం భక్తులు అన్నప్రసాదాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేవుడికీ నైవేద్యం దిట్టం పెంచి భక్తులకూ స్వామి నైవేద్య ప్రసాదాలు అందేలా చర్యలు తీసుకున్నారు.

దర్శనాల దందా తగ్గింది



తిరుమలలో రాజకీయ నాయకుల ఆర్భాటపు దర్శనాలు తగ్గాయి. వీఐపీ బ్రేక్ దర్శనాలు మునుపటిలాగే ఉన్నా, నాయకుల గుంపులు కనిపించడంలేదు. మరీ కొందరు వైసీపీ నాయకులైతే వారం తిరక్కుండానే కొండమీద తమ బృందాలతో కనిపించేవారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇష్టానుసారం వీఐపీ బ్రేక్ టికెట్లు కేటాయించేవారు. జిల్లాకు చెందిన మంత్రులకైతే రోజుకు 30 నుంచి 40 వీఐపీ బ్రేక్ దర్శనాలు కూడా కేటాయించేవారు. టికెట్ల బ్లాక్ అమ్మకాలు ఎక్కువయ్యాయనే విమర్శలూ ఉండేవి. బోర్డు సభ్యులే దుకాణాలు తెరిచేశారని ఆరోపణలు హోరెత్తేవి. ఫలితంగా సాధారణ భక్తులకు చుక్కలు కనిపించేవి. గంటలకు గంటలు పడిగాపులు తప్పేవి కావు. క్యూలైన్లలో వీరికి అన్నపానీయాలు సరిగా అందడంలేదనే విమర్శలుండేవి. ఈ ఏడాదిలో చాలా మార్పులు జరిగాయి. బ్లాక్ మార్కెట్ దాదాపుగా అరికట్టారు. దాదాపు వెయ్యి మందిపై కేసులు నమోదు చేశారు. వీఐపీలకు టికెట్ల కేటాయింపు పరిమితిని బాగా కుదించారు. క్యూలైన్‌లలో చంటిపిల్లలకు తిరిగి పాలు అందిస్తున్నారు. సులభంగా తక్కువ సమయంలో దర్శనం అయ్యేందుకు ఏఐ ఆధారిత వ్యవస్థను ఉపయోగించుకోవాలని టీటీడీ భావిస్తోంది.

'ఉచిత టోకెన్ తీసుకుని వచ్చాం. రెండు గంటల్లోనే దర్శనం పూర్తయింది. సెలవులు కదా ఎక్కువ సమయం పడుతుందేమో అనుకున్నాం. కానీ త్వరగానే బయటకు వచ్చేశాం. తోపులాటలు కూడా ఎక్కడా కనిపించలేదు. ఎక్కడిక్కడ అన్నప్రసాదాలు, మజ్జిగ, పాలు ఇస్తున్నారు.



- వెంకటలక్ష్మీ, విజయవాడ

ఎస్జీటీల బదిలీల్లో గందరగోళం

- జీవో ప్రకారం బదిలీలు నిర్వహించాలన్న యూనియన్లు
- నిబంధనలకు లోబడే నిర్వహిస్తున్నామన్న అధికారులు



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు - జీవో ప్రతులు చూపుతున్న టీచర్లు

నేటి బదిలీ షెడ్యూల్ : శుక్రవారం ఉదయం 8.30 గంటలకు సీరియల్ నంబరు 1001 నుంచి మొదలై 1500 వరకు సాగుతుంది. మధ్యాహ్నం 2.30 గంటలకు సీరియల్ నంబరు 1501తో మొదలుపెట్టి 2000 వరకు బదిలీలు నిర్వహిస్తామని డీఈవో వరలక్ష్మి తెలిపారు.

చిత్తూరు సెంట్రల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ రోజుకో మలుపు తిరుగుతోంది.స్పౌజ్ కేసుల్లో జీవో ప్రకారం బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు, టీచర్లు పట్టుపడుతుండగా నిబంధనల ప్రకారమే చేస్తున్నామంటూ విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. చిత్తూరు పర్మన్ మెమోరియల్ స్కూల్లో మంగళవారం డీఈవో వరలక్ష్మి ఆధ్వర్యంలో మొదలైన ఎస్జీటీల మ్యానువల్ కౌన్సెలింగ్‌లో దాదాపు 800మందికి పైగా బదిలీ అయ్యారు.వరుస సంఖ్య 703లోని ఎస్జీటీతో స్పౌజ్ పాయింట్స్ వినియోగంపై మొదలైన సమస్య పెద్దదైంది.గురువారం ఉదయం 11 గంటలకు 501 వరుస సంఖ్య నుంచి సాఫీగా మొదలైన బదిలీ కౌన్సెలింగ్ సాయంత్రానికి వేడెక్కింది.జీవో ప్రకారం కౌన్సెలింగ్ చేపట్టాలి, కంపల్సరీ స్పౌజ్ అభ్యర్థులకు న్యాయం చేయాలి అంటూ 5 గంటలకు ఎస్జీటీలు నిరసనకు దిగారు.భార్యాభర్తలు ఒకే ప్రాంతంలో 8 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుంటే ఖచ్చితమైన బదిలీ కిందికి వస్తారు. పాయింట్ల ఆధారంగా మొదట వచ్చే భర్త/భార్య జిల్లాలో ఏ ప్రాంతానికైనా బదిలీ కోరుకునే వెసులుబాటు ఉంది. తదుపరి వచ్చే టీచర్ భర్త/భార్య కోరుకున్న సమీప ప్రాంతానికి వెళ్లాల్సి ఉందని అధికారులు చెప్పారు.అయితే ఇద్దరూ తలో వైపు వెళతామంటూ పట్టుబడుతుండడంతోనే దుమారం రేగుతోందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఎస్జీటీల ఆందోళన సమాచారంతో డీఆర్వో మోహన్ కుమార్ కౌన్సెలింగ్ సెంటర్‌కు చేరుకుని డీఈవో వరలక్ష్మితో పాటు ఆర్జేడీ శామ్యూల్‌తో ఫోన్‌లో చర్చించారు. బదిలీ జీవోలో వెసులుబాటు ఉన్నంత వరకు న్యాయం చేస్తామని ఎస్జీటీలకు హామీ ఇచ్చాక 6.30 గంటలకు కౌన్సెలింగ్ మళ్లీ మొదలై రాత్రి 12 గంటల వరకు కొనసాగింది.

'ఫేక్' నాటకం ఎవరిది?

- వివరాలు 8లో -

- నకిలీ ఉత్తర్వులతో గంగమ్మ గుడిలోని ఐదుగురికి పదోన్నతులు
- వాస్తవం వెలుగుచూడటంతో సస్పెన్షన్.. క్రిమినల్ కేసులు
- లబోదిబోమంటున్న భజంత్రీలు

ఐదుగురు భజంత్రీలకు పదోన్నతులు.. పేరిట 'ఫేక్' నాటకం ఆడిందెవరు? ఆడించింది ఎవరు? దీని వెనుక వారికి ఉన్న ప్రయోజనం ఏమిటి? ఎవరి కళ్లలో ఆనందం చూడాలని.. ఎవరిని సంతృప్తి పరచాలని నకిలీ ఉత్తర్వులు తయారు చేశారు? ఇంకా సమాధానం దొరకని ప్రశ్నలివి. వైసీపీ కాలంనాటి ఈ ఫేక్ డ్రామా ఇప్పుడు వెలుగు చూడటంతో ఆ ఐదుగురు సస్పెండయ్యారు. క్రిమినల్ కేసులు ఎదుర్కోనున్నారు. తిరుపతి గంగమ్మ గుడిలోని ఈఘటనపై ఆరాతీస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లబ్ధిదారుల గుర్తింపు

తిరుపతి(ఎంఆర్‌పల్లె), జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాన సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలకు అర్హులైన రైతులను గుర్తించినట్లు జిల్లా వ్యవసాయధికారి ప్రసాద్‌రావు తెలిపారు. 1,45,360 మంది రైతులను గుర్తించినట్లు వెల్లడించారు. జాబితాను ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని, అక్కడి సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈనెల 20వ తేదీలోపు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే 3,180మంది రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారని తెలిపారు. అర్హులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.20వేలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

కూటమి నాయకుల సంబరాలు




చంద్రగిరిలో కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు, కార్యకర్తలు -తిరుమలలో మొక్కుల చెల్లింపు

చంద్రగిరి, జూలై 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద బాణ సంచా కాల్చి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు లేకుండా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సింగు సుధా, రమేష్‌రెడ్డి, బాలకృష్ణమూర్తి, కొందూరు ప్రవీణ్ రాయల్, రాజులగారి వినోద్, బీజేపీ నాయకుడు నరేష్‌కుమార్‌నాయుడు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తిరుమల: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా తిరుమల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం తిరుమల శ్రీవారికి 1,052 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. టీడీపీ తిరుమల అధ్యక్షుడు రాజుయాదవ్, ప్రధాన కార్యదర్శి శివషణ్ముగం, రాజేంద్రరాజు రెండున్నర కేజీల కర్పూరాన్ని వెలిగించి 501 కొబ్బరికాయలు సమర్పించారు. అలాగే టీడీపీ నేత వెంకటస్వామి, తారకేష్, దేవేంద్ర కూడా మరో 551 కొబ్బరికాయలు కొట్టారు. సీఎం చంద్రబాబుకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండాలని, నారా లోకేశ్ త్వరలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలని శ్రీవారిని కోరుకున్నామని రాజుయాదవ్ తెలిపారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ తిరునాళ్ల



రామచంద్రాపురం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గంగిరెడ్డిపల్లి దళితవాడలో గురువారం రేణుకా ఎల్లమ్మ తిరునాళ్ల వైభవంగా ప్రారంభం అయింది. తిరుమంజనం నిర్వహించాక అమ్మవారి మూలమూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు భారీగా పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యుత్ దీపాలు, దేవతా మూర్తుల కటౌట్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం తపస్నాన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

టీడీపీ సీనియర్ కార్యకర్తకు నివాళులు

రామచంద్రాపురం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కమ్మకండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త రావిళ్ల రామకృష్ణమనాయుడు గురువారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే నాని తనయుడు వినీల్ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించినవారిలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, జనార్దన చౌదరి, మధుసూదన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంనాయుడు, సురేంద్రనాయుడు, గిరిధర్‌రెడ్డి, మునెయ్య, ప్రతాప్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో

రామచంద్రాపురం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈవో మార్కండేయనాయుడు కోరారు. గురువారం మిట్టూరులోని చేకూరు నాగమనాయుడు ఎర్రమల జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా బోధన జరుగుతోందన్నారు. ప్రభుత్వం నాణ్యమైన భోజనం, నోటుపుస్తకాలు, యూనిఫాం తదితరాలను సమకూర్చుతోందన్నారు. ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ వేణుగోపాల్‌నాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ చిట్టిబాబు, ఉమామహేశ్వర్, వెంకటరామయ్య, దిలీప్‌కుమార్, కృష్ణార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్: తుమ్మలగుంటజెడ్పీహైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాం, డిక్షనరీలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో-2 శంకరయ్యతో హెచ్‌ఎం భారతి కలసి విద్యార్థులకు అందజేశారు. తొలిరోజు తక్కువసంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారని సమాచారం. టీచర్లు పాల్గొన్నారు.

రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ



భాకరాపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గిడ్డయ్య రైతులకు సూచించారు. చిన్నగొట్టిగల్లు రైతు సేవా కేంద్రంలో గురువారం ఆయన వేరుశనగ విత్తనాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 720 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర రెడ్డి, వ్యవసాయ అధికారి ధనలక్ష్మి, టీడీపీ నేతలు శివకుమార్, మోహన్ రెడ్డి, రాజగోపాల్ నాయుడు, ఎర్రయ్య నాయుడు, మురళీ, వెంకట నాగిరెడ్డి, సర్పంచ్ మనోహర పాల్గొన్నారు.

బండ వేషంలో గంగమ్మ దర్శనం



చంద్రగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మిట్టమీద గంగమ్మ గురువారం బండ వేషంలో భక్తులకు దర్శనమిచ్చారు. జాతరలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేసి, బండ వేషధారణిగా అలంకరించి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి, ఉభయదారులు కోటకొండ సావిత్రి శ్రీనివాసులు, బండి మధు భాగ్యలక్ష్మి, పాదిరి చంద్రారెడ్డి, చంద్రగిరి ప్రజలు పాల్గొన్నారు.

తిరుమల బడిలో పోలీసుల యోగాసనాలు



ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా తిరుమల ట్రాఫిక్, క్రైం పోలీసులు తిరుమలలోని ఎస్వీ హైస్కూల్‌లో యోగసనాలు వేశారు. సీఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. **- తిరుమల, ఆంధ్రజ్యోతి**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రమాద స్థలంలో మృతిచెందిన సుబ్రమణ్యం

పాకాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిలో దామలచెరువు గుండ్లగుట్టపల్లె మధ్య భూమికట్ట వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. సదుం వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ రోడ్డుపై ట్రాక్టర్‌ని ఆపాడు. అదే సమయంలో పుల్లావాండ్లపల్లెకు చెందిన సుబ్రమణ్యం (55) ద్విచక్ర వాహనంపై వెళ్తూ ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. దీంతో సుబ్రమణ్యం తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. ట్రాక్టర్ వెనుక ట్రాలీకి సిగ్నల్ లైట్లు లేకపోవడంతో ట్రాక్టర్‌ను గుర్తించక ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సీఐ సుదర్శన ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్కూటీల ఢీ: ఇద్దరికి గాయాలు

తిరుపతిరూరల్, మే12(ఆంధ్రజ్యోతి): ఉప్పరపల్లె వద్ద వీఐపీ రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. పూటుగా మద్యం సేవించి ఒకరు స్కూటీపై వస్తూ ఎదురుగా వస్తున్న స్కూటీనీ ఢీకొనడంతో ఈప్రమాదం చోటుచేసుకుంది.

మహిళలకు క్యాన్సర్ పరీక్షలు



భాకరపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని స్వీకర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం చెరువుముందరపల్లెలో వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ సెంటర్, టాటా ట్రస్టు ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 54 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, వైద్యులు తేజస్విని, హేమంత్ కుమార్ రెడ్డి, సిబ్బంది, టీడీపీ నేతలు శివకుమార్,రాజగోపాల్ నాయుడు,ఎర్రయ్య నాయుడు, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



మృతి చెందిన చెంచయ్య

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం గాంధీనగర్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. సీఐ చిన్నగోవిందు వివరాల మేరకు.. తిరుపతి రూరల్ మండలం గాంధీనగర్‌కు చెందిన సానంబురు చెంచయ్య (40) రాళ్లు కొట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. చెర్లోపల్లి నుంచి గాంధీనగర్‌కు రోడ్డుపై నడిచి వెళుతుండగా చంద్రగిరి నుంచి తిరుపతి వైపు అతివేగంగా వస్తున్న కేఏ07సీ 0719 నంబరు గల కారు అదుపుతప్పి బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని పోలీసులు నిర్ధారించారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమస్యలు భరించలేక ఆత్మహత్యకు యత్నించిన కడప జిల్లాకు చెందిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు.. కడప జిల్లా చిలమకూరు గ్రామానికి చెందిన నగనూరు వెంకటసుబ్బయ్య(44) తిరుపతి అత్తులూరి ట్రస్టులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఆర్థిక, ఇంట్లో సమస్యలతో జీవితంపై విరక్తి చెంది గ్రీన్‌పార్కు అపార్టుమెంటు సమీపంలోని ఖాళీ స్థలంలో మంగళవారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. సమీప బంధువు వెంకటేశ్వర్లు విషయం తెలుసుకుని అక్కడకు చేరుకుని మంటలు ఆర్పి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. సీఐ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో అపార్ట్‌మెంట్ పైనుంచి పడి మృతి



మృతిచెందిన నాగరాజు

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో భవనంపై నుంచి పడి ఎక్స్‌కవేటర్ ఆపరేటర్ మృతి చెందిన ఘటన గురువారం తిరుపతి రూరల్‌లో చోటు చేసుకుంది. సీఐ చిన్నగోవిందు కథనం మేరకు.. చిత్తూరు జిల్లా సోమల మండలం పెద్ద ఉప్పరపల్లికి చెందిన సారా నాగరాజు(32) తిరుపతిలో ఎక్స్‌కవేటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. తాగుడుకు బానిస కావడంతో భార్య వదిలివెళ్లిపోయింది. శ్రీనగర్ కాలనీలో చిన్నాన్న కృష్ణారెడ్డి ఇంట్లో తల్లి సరోజమ్మతో కలిసి ఉంటున్నాడు. మంగళవారం రాత్రి ఇంటికి వచ్చి మద్యం తాగాడు. ఎదురుగా నిర్మాణంలో ఉన్న అపార్టుమెంటు రెండవ అంతస్తుపై పడుకున్నాడు. బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించే సరికి నాగరాజు కిందపడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించుకోవాలి



నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 12(ఆంధ్రజ్యోతి): విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్లకు కట్టబెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ఆదానీకి అప్పగించే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీలకు పంగనామాలు పెట్టిందన్నారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిన్నం పెంచలయ్య, విశ్వనాథం, ఏఐటీయూసీ నాయకులు శ్రీరాములు, శివకుమార్, కేవై రాజా, ఎన్‌డీ రవి, గోవిందరస్వామి, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నగర నూతన కార్యవర్గం



తిరుపతి(వైద్యం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నగర కార్యవర్గాన్ని గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పార్థసారథిరెడ్డి, గొడుగుచింత గోపి, నాగరాజు యాదవ్, పీవీ రమేష్, ప్రధాన కార్యదర్శులుగా తలారి గోపీచంద్, చెంగర్‌రాయులు, పి.శివకుమార్, కే.మహేష్‌బాబు, కృష్ణమూర్తి, కార్యదర్శులుగా జి.మోహన్, పి.జగపతిబాబు, జయకుమార్, సైమన్ చక్రి, శివశక్తి, టి.మణికంఠ, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దవన్ కళ్యాణ్, మందల సాయి, కార్యవర్గ సభ్యులుగా వినోద్‌కుమార్, వాసు, రాజగోపాల్, ఎస్సీ, ఎస్టీ విభాగం చైర్మన్లుగా నవీన్‌కుమార్, ధనుంజయ కుమార్, అసంఘటిత రంగ వర్కర్లు, ఉద్యోగుల కమిటీ చైర్మన్‌గా దాసరి చిరంజీవి, మైనారిటీ విభాగం చైర్మన్‌గా సలీముల్లాను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాల గురవంబాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాంగాటి గోపాల్‌రెడ్డి, నేతలు మురళీకృష్ణ, సింధూజ, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

వారాహి ఆలయాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోండి



డీఆర్వో నరసింహులుకు వినతిపత్రం అందజేస్తున్న హిందూ చైతన్య వేదిక నాయకులు

తిరుపతి(కలెక్టరేట్), జూన్ 12(ఆంధ్రజ్యోతి): తిరుచానూరు సమీపంలోని స్వర్ణముఖి తీరంలో ఉన్న వారాహి అమ్మవారి ఆలయాన్ని కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ చైతన్య వేదిక నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో డీఆర్వో నరసింహులును కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆలయంలోని మూలవిరాట్ విగ్రహాన్ని, గుడి సామగ్రిని స్వర్ణముఖి తీరంలో పడేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మహారుద్రస్వామి, కిరణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధికి నిదర్శనం కూటమి ప్రభుత్వం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్

తిరుపతి(వైద్యం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి, ప్రజల మన్ననలు పొందిందని జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తిరుపతి పరిధిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చొరవతో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. జీవకోన, ఎమ్మార్‌పల్లెలో గంజాయి నియంత్రణ, అకతాయిల ఆగడాలను కట్టించేందుకు పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రత్యేకంగా టీడీఆర్ మేళా నిర్వహించి 500 మంది అర్హులకు న్యాయం చేశారని వివరించారు. స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జనసేన నేతలు సురేష్, మురళి, వెంకటేష్, జయంతి పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): అలిపిరి వద్ద గురువారం పెను ప్రమాదం తప్పింది. లింక్ బస్టాండు సమీపంలో ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేసే కేంద్రం వద్ద ఒక ప్రయివేటు టూరిస్టు బస్సు అదుపు తప్పి పిట్ట గోడను ఢీకొంది. ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేరు. బస్సు పిట్టగోడను కాకుండా ఎస్ఎస్‌డీ టోకెన్ల కేంద్రంపైకి దూసుకెళ్లి ఉంటే ఘోర ప్రమాదం జరిగి ఉండేదని విజిలెన్సు అధికారులు చెప్పారు. బ్రేక్ ఫెయిల్ కావడం వల్లే ఇలా జరిగిందని డ్రైవర్ జావెద్ చెప్పారు. హైదరాబాదు నుంచి 40 మంది ప్రయాణికులతో ఆ బస్సు బుధవారం తిరుపతికి వచ్చింది. అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు.

నైతిక విలువలు పాటించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శంకర విజయేంద్ర సరస్వతి

తిరుచానూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నైతిక విలువలు, సంప్రదాయాలను పాటించి ఆధునిక విజ్ఞానాన్ని సమన్వయంగా అభ్యసించాల్సిన అవసరం ఉందని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అన్నారు. పాడిపేటలో థింక్ ఇన్ఫినిటీ పాఠశాలను గురువారం ఆయన ప్రారంభించారు. పాఠశాలచైర్మన్ వెంకట్ చివుకుల,ప్రిన్సిపాల్ చక్రవర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల తనిఖీ

చంద్రగిరి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కార్మిక శాఖ, ప్రగతి సంస్థలు సంయుక్తంగా చంద్రగిరిలో పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించాయి. అనంతరం పోలీస్ స్టేషన్ ముందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించాయి. కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు హేమాచారి, ప్రవీణ్‌కుమార్, శ్రీమన్నారాయణ, ఎస్ఐ అనిత, ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజారెడ్డి, ఏపీ యానాది సంఘం అధ్యక్షుడు కోటయ్య పాల్గొన్నారు.

కార్పొరేషన్ లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

చెన్నై, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): చెన్నైలోని మాధవరం బస్ టెర్మినల్‌లో ఏపీఎస్ ఆర్టీసీ బస్సు కార్పొరేషన్ లారీని ఢీకొంది. ఈ ఘటనలో 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. మాధవరం బస్ టెర్మినల్ నుంచి 30 మందికి పైగా ప్రయాణికులతో గురువారం ఉదయం 10.30 గంటలకు తిరుపతికి ఏపీఎస్ ఆర్టీసీ బస్సు బయలుదేరింది. మాధవరం జంక్షన్ మీదుగా మధురవాయల్ చేరుకుంటుండగా రోడ్డు పక్కన నిలిపివున్న కార్పొరేషన్ లారీని ఢీకొంది. బస్సు ముందుభాగం నుజ్జునుజ్జు కాగా, డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

విమాన ప్రమాద మృతులకు సంతాపం



క్యాండిల్స్‌తో సంతాపం తెలుపుతున్న కరుణాకరరెడ్డి తదితరులు

తిరుపతి(జీవకోన), జూన్ 12(ఆంధ్రజ్యోతి): గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మృతులకు వైసీపీ సంతాపం తెలిపింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద క్యాండిల్స్ వెలిగించి సంతాపం తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష, నాయకులు మల్లం రవిచంద్రారెడ్డి, నల్లాని బాబు, బ్రహ్మానందరెడ్డి, అనిల్, విజయలక్ష్మి, దినేష్‌రాయల్, తిరుమల పాల్గొన్నారు.

హెచ్‌ఎంగా సుమతమ్మ

పాకాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దామలచెరువు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా డి.సుమతమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. సదుం మండలం బూరుగమంద ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై ఈమె వచ్చారు.

జోరువాన





తిరుపతి అర్బన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలో గురువారం సాయంత్రం జోరు వర్షం కురిసింది. పగలు ఎండ తీవ్రత కొనసాగినా సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. పెద్ద పెద్ద చినుకులతో మొదలై కాసేపు దంచికొట్టింది. గరుడ వారధిపై నుంచి దూకుతున్న నీరు జలపాతాలను తలపించాయి. వీధుల్లో నీరు జోరుగా ప్రవహిస్తూ లోతట్టు ప్రాంతాలకు చేరాయి. ప్రధాన కూడళ్లు జలమయమయ్యాయి. మురుగు కాలువలు పొంగిపొర్లాయి. వర్షం కురుస్తున్నంత వరకూ వాహనాలు, జన సంచారం స్తంభించింది. కొందరు తడుస్తూనే గమ్యస్థానాలకు చేరుకోవడం కనిపించింది. వీధి వ్యాపారులకు అటంకం నెలకొంది. వాతావరణం చల్లబడి ప్రజలకు ఊరటనిచ్చింది.

తిరుపతి

శ్రీ స్వామి హథీరాంజీ మఠము, తిరుపతి
భూముల కౌలు బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం. బి4/2262/2003 తేది: 03-06-2025

తిరుపతి జిల్లా తిరుపతి అర్బన్ మండలం తిరుపతి పట్టణం నందు గల శ్రీ స్వామి హథీరాంజీ మఠమునకు చెందిన, ఈ క్రింద తెలిపిన భూములను మూడు సంవత్సరాల కాలపరిమితికి అనగా **01-07-2025 నుండి 30-06-2028** వరకు కౌలుకు చేసుకొనుటకు గాను క్రింద తెలిపిన పట్టికలోని తేదీలలో ఆయా గ్రామాల సచివాలయ ఆవరణలో ఉదయం 11-00 గంటలకు బహిరంగ వేలము ద్వారా **('AS IT IS WHERE IT IS')** కౌలుకు ఇవ్వబడును. సదరు వేలము పరిపాలన అధికారి, శ్రీ స్వామి హథీరాంజీ మఠము వారిచే అనుమతించబడిన మఠము అధికారులచే మరియు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరుపబడును. ఈ వేలము శ్రీయుత కమీషనరు దేవాదాయ శాఖ, గొల్లపూడి- విజయవాడ వారి అనుమతి ఉత్తర్వులకు లోబడి జరుపబడును.

షరతులు : 1) బహిరంగ వేలములో పాల్గొను ఆసక్తిగల వ్యక్తులు ఒక్కొక్కరు వేలమునకు ముందుగా క్రింది తెలిపిన బిటములలో తెలిపిన విధముగా నగదుగా గాని లేక డి.డి.ని శ్రీ స్వామి హథీరాంజీ మఠము తిరుపతి పేరుతో తిరుపతిలో చెల్లుబాటు అగునట్లు ఏదైనా జాతీయ బ్యాంకు నుండి నిధరావత్తుగా చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. వేలమునకు ముందుగానే ఆసక్తిగల పాటదారులు సదరు భూములను తప్పక తనిఖీ చేసుకొనవలెను. 2) ఈ బహిరంగ వేలము నందు మఠముతో ఎట్టి వ్యాజ్యములున్నవారు, బకాయిలు ఉన్నవారు వేలములో పాల్గొనుటకు అనుమతించబడరు. 3) సదరు వేలము పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాడిన హెచ్చు పాట మొత్తమును వెంటనే చెల్లించి తగిన రశీదు పొందిన మీదటనే సదరు పాటదారు షెడ్యూలు దాఖలా భూములను సాగు చేసుకొనుటకు అనుమతించబడును. చెట్లను తొలగించుట, మట్టి తీయుట ఇసుక తరలించుట మరియు మఠము ఆస్తికి ఎటువంటి నష్టమును కలిగించరాదు. 4) ఈ వేలములో అనుమతింపబడిన హెచ్చు పాటదారు, అనుమతించిన కాలపరిమితి అంతమున మఠం ఆస్తులకు, ఎటువంటి నష్టము కలిగించలేదను విషయమును ధృవీకరించిన మీదట మాత్రమే అతని ధరావత్తు పైకమును ఎటువంటి వడ్డీ లేకనే వాపసు చేయబడును. 5) సదరు వేలము ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పాడిన హెచ్చు పాట మొత్తమును మఠమునకు చెల్లించవలయును. ఇందుకు తప్పినచో అతను చెల్లించిన ధరావత్తు మొత్తము మఠమునకు అపరాధము క్రింద జమకట్టబడును. అదియును గాక సదరు భూములను మరల వేలములో కౌలుకు ఇవ్వుట జరుగును. అట్టి వేలమున మఠమునకు ఏదైనా నష్టము వాటిల్లినా సదరు నష్టమును, ఖర్చులను, మొదలగునవన్నియు ప్రథమ హెచ్చుపాటదారుని వద్ద నుండి వసూలు చేయబడును. 6) ఈ వేలము పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుని ధరావత్తు తప్ప మిగిలిన వారి ధరావత్తులు వాపసు చేయబడును. 7) హెచ్చు పాటదారుడు తన సొంత ఖర్చులతో తనే సదరు భూములను సాగు చేసుకొనవలెను గాని ఇతరత్రా చట్టవ్యతిరేక పనులు చేయరాదు. 8) సదరు భూములను సబ్‌లీజులకు ఇచ్చుట చట్ట విరుద్ధము ఆ విధముగా చేసినయెడల హెచ్చు పాటదారునిపై చట్ట ప్రకారము సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. మరియు అందుకు అగు యావత్తు ఖర్చులు హెచ్చు పాటదారుని వద్ద నుండి రాబట్టుకొనబడును. మరియు సదరు భూములను ఎటువంటి ముందస్తు నోటీసు లేకనే మఠం వారు స్వాధీనము చేసుకొనబడును. మరియు అతని డిపాజిట్టును కూడా అపరాధము క్రింద మఠమునకు జమచేసుకొనబడును. 9) హెచ్చు పాటదారుడు ప్రతి సంవత్సరం ఏ సంవత్సరమునకు , ఆ సంవత్సరము కౌలు పైకము ముందుగానే అనగా జులై నెల అయిదవ తేదీలోగా మఠమునకు చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని ఎడల ఎటువంటి నోటీసు ఇవ్వకనే సదరు భూములను స్వాధీనము చేసుకొనుటకు మఠము వారికి అధికారము కలదు. 10) హెచ్చు పాటదారుడు తన సొంత ఖర్చులతో లీజుడీడు రిజిష్టరు చేసి మఠమునకు ఇవ్వవలెను. 11) హెచ్చు పాటదారుడు సదరు కౌలు కాలము ముగిసిన వెంటనే సదరు భూములను మఠమునకు స్వాధీనము చేయవలెను. ఎటువంటి తగాదాలు చేయరాదు. 12) ఈ వేలములో హెచ్చు పాటదారుని కాక పాటదారులలో మరియొకరిని ఎన్నుకొనుటకు మఠము అధికారులకు పూర్తి హక్కు కలదు. 13) ఈ వేలము శ్రీయుత కమీషనరు, దేవాదాయశాఖ, గొల్లపూడి- విజయవాడ వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి జరుపబడును. 14) మఠము అనుమతించి, అదనపు మొత్తము నిర్ణయించిన మీదట వాణిజ్యపంటలు అనుమతించబడును. కాని దానికి సంబంధించి ప్రభుత్వమునకు చెల్లించవలసిన వాణిజ్య పన్నులు, సెస్సులు వగైరాలు అంగీకరించబడిన పాటదారులే భరించవలయును. 15) కౌలు కాలములో సంభవించు అతివృష్టి అనావృష్టి లేదా యెట్టి మానవాతీత కష్టనష్టములతో సంబంధము లేకుండా కౌలు పైకము మొత్తముగా మఠమునకు చెల్లించవలెను. 16) కౌలు కాలపరిమితి ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు భేషరతుగా మఠము ఆస్తిని ఎటువంటి నష్టము కలిగించకుండా తిరిగి మఠమునకు స్వాధీనము చేయవలెను. అట్లు స్వాధీనపరచని యెడల కౌలు కాలము ముగిసిన రోజు నుండి ఆక్రమణ దారునిగా పరిగణించి అతను చెల్లించిన ధరావత్తును అపరాధము క్రింద జమ చేసుకొనబడును. మరియు అట్టి అక్రమ అనుభవమునకు గాను హెచ్చు పాటకు రెట్టింపు మొత్తమును మొదటి సంవత్సరమునకు దామేజెస్‌గా చెల్లించవలయును.అదే విధముగా ఎన్ని సంవత్సరములు అక్రమంగా స్వాధీనములో ఉన్నను, ముందు సంవత్సరము మొత్తమునకు రెట్టింపు మొత్తమును దామేజెస్‌గా చెల్లించవలసియుండును. 17) ఈ వేలము ఎటువంటి కారణములు తెలుపకనే రద్దు పరచుటకు , వాయిదా వేయుటకు మఠము అధికారులకు హక్కు కలదు. 18) ఇతర వేలము షరతులు వేలం రోజున చదివి వినిపించబడును.

షెడ్యూలు: తిరుపతి జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణము నందు గల శ్రీస్వామి హథీరాంజీ మఠమునకు చెందిన భూములు.

Name of the village: GUNTIPEDU	Place of Public Auction: Sachivalayam,GUNTIPEDU	Date ofAuction: 18-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
1)	GUNTIPEDU	113/1	0.12		
		113/31	0.18		
		122/18	0.29		
		131/3	0.22		
		132/13	0.10		
		132/17	0.07		
		132/20	0.09		
		132/22	0.07	3.08	3500/-
		133/3	0.06		
		134/1	0.09		
		134/5	0.29		
		134/8	0.08		
		123/7	0.24		
		124/13	0.57		
		133/6	0.28		
		134/18	0.33		

Name of the village: RAGITUNTA	Place of Public Auction: Sachivalayam,RAGITUNTA	Date ofAuction: 18-06-2025.

S.No	Village	Survey.No. No.	Extent Ac/Cts	Auction Deposit (Rs)
2)	RAGIGUNTA	325/16	0.18	1000/-
		314/12	0.93	1000/-
		309/1	0.30	1000/-
		349/2	1.04	1000/-
		349/2	1.04	1000/-
		349/3	0.80	1000/-
		349/3	0.80	1000/-

Name of the village: PEDDA ANJIMEDU	Place of Public Auction: Sachivalayam,PEDDA ANJIMDU	Date ofAuction: 19-06-2025.

S.No	Village	Survey.No. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
3)	PEDDA- ANJIMEDU	44	0.68		
		50	0.80		
		52	0.20		
		54	0.18		
		85	0.04	3.43	3500/-
		85/A	0.31		
		92	0.08		
		97	0.50		
		100	0.64		

Name of the village: YERRAGUNTA	Place of Public Auction: Sachivalayam,YERRAGUNTA	Date ofAuction: 20-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts	Auction Deposit (Rs)
4)	YERRAGUNTA			
	58/3	2.72		
	58/6	1.63	6.14	6500/-
	58/7	1.79		

Name of the village: THIMMAIAHGUNTA	Place of Public Auction: Sachivalayam, THIMMAIAHGUNTA	Date ofAuction: 20-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts	Auction Deposit (Rs)
5)	THIMMAIAH- GUNTA	324/12	0.20	1000/-
		2	0.67	1000/-

Name of the village: VENKATAPURAM	Place of Public Auction: Sachivalayam, VENKATAPURAM	Date ofAuction: 20-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts	Auction Deposit (Rs)
6)	VENKATA- PURAM	304/1	0.37	1000/-
		243/1	0.46	1000/-

Name of the village: MANGALAM	Place of Public Auction: Sachivalayam, MANGALAM	Date ofAuction: 20-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts	Auction Deposit (Rs)
7)	MANGALAM	54/1	1.66	2000/-

Name of the village: KUNTRAPAKAM	Place of Public Auction: Sachivalayam, KUNTRAPAKAM	Date ofAuction: 21-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
8)	KUNTRAPAKAM	71/1	0.06		
		71/3	6.40		
		71/4	2.36	9.08	50,000/-
		71/5	0.26		
.		395/1	8.73		
		395/2	20.83	29.70	1,00,000/-
		402/1	0.14		

Name of the village: NALLAMANIKALVA	Place of Public Auction: Sachivalayam, NALLAMANIKALVA	Date ofAuction: 21-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
9)	NALLAMANI- KALVA	48/1	0.38		1000/-
		59/5	1.59		3000/-
		52/5	0.63		1000/-
		45/13	0.30	1/2	1000/-
		45/13	0.30	1/2	1000/-
		47/4	0.10		
		47/5	0.08		
		47/6	0.10	0.36	1000/-
		47/8	0.08		
		51/9	0.98		2000/-
		9/3	0.03		1000/-

Name of the village: VEDANTHAPURAM	Place of Public Auction: Sachivalayam, VEDANTHAPURAM	Date ofAuction: 21-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
10)	VEDANTHA- PURAM	212/1	0.58	0.98	10,000/-
		213/1	0.40		

Name of the village: PERUR	Place of Public Auction: Sachivalayam, PERUR	Date ofAuction: 23-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
11)	PERUR	154/3	1.77		10,000/-
		87/1	2.66	4.46	25,000/-
		87/2	1.80		
		299	1.81		10,000/-

Name of the village: PUDIPATLA	Place of Public Auction: Sachivalayam, PUDIPATLA	Date ofAuction: 23-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
12)	PUDIPATLA	352/B2	6.92		
		353/B2	1.04		
		343	3.66	12.77	1,00,000/-
		344	1.15		

Name of the village: PYDIPALLI	Place of Public Auction: Sachivalayam, PYDIPALLI	Date ofAuction: 23-06-2025.

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
13)	PYDIPALLI	19	1.51		
		20	9.10		
		21	4.53	16.17	1,00,000/-
		22	1.03		

Name of the village: MITTAPALEM	Place of Public Auction: Sachivalayam, MITTAPALEM	Date ofAuction: 24-06-2025. & 25-06-205

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
14)	MITTAPALEM	158	0.71	0.84	1000/-
		159	0.13		
		158	0.30		1000/-
		338/8	0.30		1000/-
		202/1	0.46		1000/-
		238/4	0.60		1000/-
		233	0.54		1000/-
		43/1	0.29		
		44	0.99		
		97/4	0.10	2.40	5000/-
		264/12	0.64		
		263/6	0.36		
		263/5	0.02		
		3/2	1.54		2000/-
		49	2.72		
		50/1	0.10	2.82	3000/-
		157/1	0.18		
		157/2	0.77	0.95	2000/-
		263/3	0.01		
		263/5	0.02		
		263/6	1.35	1.47	2000/-
		263/2	0.09		
		596/1B			
		595	1.14		2000/-
		594			
		205	0.76		1000/-
		154/2	0.15	0.29	1000/-
		154/3	0.14		
		212/2	0.21	0.53	1000/-
		234/1	0.32		
		235/1	0.27		1000/-
		235/1	0.45		1000/-
		212/1	0.06		
		240/6	0.13	0.32	1000/-
		240/7	0.13		
		270/2	0.29		1000/-
		202/2	0.30		1000/-
		202/1	0.45		1000/-
		205	0.90		
		206/1	0.30	1.82	2500/-
		220	0.62		
		234	0.23		
		235/1	0.69	0.92	2000/-
		202/2	0.16		
		202/3	0.29	0.54	1000/-
		202/4	0.09		
		161/1	0.42		
		132/3	0.21	0.83	2000/-
		159/3	0.20		
		202/1	0.60		1000/-
		233	0.09	0.39	1000/-
		234/1	0.30		
		202/1	0.27		1000/-
		201/3	0.63		1000/-
		234/1	0.53		1000/-
		234	0.40		1000/-
		270/1	0.29		1000/-
		205	0.42		1000/-
		205	0.36		1000/-
		216/1	0.28		1000/-
		227/2	1.06		1000/-
		233	0.33		1000/-

Name of the village: CHANDRAGIRI	Place of Public Auction: Sachivalayam-2 CHANDRAGIRI	Date ofAuction: 26-06-2025, 27-06-205 & 28-06-2025

S.No	Village	Survey. No.	Extent Ac/Cts		Auction Deposit (Rs)
15)	CHANDRAGIRI	849	2.23		2500/-
		894	2.37		2500/-
		1368	2.60		3000/-
		1253	1.03		1000/-
		1278	0.08		
		1281	0.26	0.34	1000/-
		1081	0.73		
		1079	0.45		
		1089	1.00		
		1090	0.12	3.23	5000/-
		1080	0.71		
		1092	0.22		
		943	0.50		
		944	0.86	1.51	2500/-
		1046/3	0.15		1000/-
		1232			
		1234	1.37		2000/-
		1232			
		1233			
		1234	1.37		2000/-
		1232			
		1233	1.37		2000/-
		1234			
		1247	0.33		1000/-
		1094	0.37	0.95	2000/-
		1095	0.58		
		1092	0.54		
		1093	0.35	1.19	2000/-
		1094	0.30		
		1108	1.55		2000/-
		1030	0.75		1000/-
		1030	1.33		2000/-
		1277			
		1278	0.37		1000/-
		1225	1.61		2000/-
		1043	0.72		
		1041	1.67	2.40	3000/-
		1106	1.16		2000/-
		1030	0.40		1000/-
		1344	0.49		1000/-
		1345/1			
		1243	0.62		1000/-
		1247/1	0.49		
		1250	0.23		
		1251	0.27	1.02	2000/-
		1253	0.03		
		1245	1.39	2.69	3000/-
		1247/1	1.30		
		1043	0.35	0.97	
		1046	0.62		1000/-
		1281	1.50	1.56	
		1263	0.06		2000/-
		1361	4.39		
		1362	0.64	5.03	10,000/-
		1261	0.48		
		1263	0.54	1.36	
		1253	0.34		2000/-
		1069	0.20		
		1068	0.12	1.38	
		1102	0.98		2000/-
		1243	1.11		
		1247	1.07	2.18	2500/-
		1030	1.50		2000/-
		1222	0.56		
		1223	1.72	2.28	2500/-
		1222	1.78		
		1224	0.51	2.29	
		1132/2	1.96		2000/-
		1277			
		1278	1.33		1500/-
		1269	0.39		1000/-
		1238	1.77		
		1239	0.30	4.93	
		1242	2.86		10,000/-
		1239	1.20		
		1241	3.78	4.98	10,000/-
		131	3.00		3000/-
		131	3.92		4000/-
		1088	0.45		1000/-
		1029	0.47		1000/-
		1106	1.16		1500/-
		1107	1.01		
		1034	0.37	2.91	3000/-
		1035	1.53		
		1248	0.96		1000/-
		1247	1.27		1500/-
		1248			
		1095	1.10		
		1096	0.40	1.50	1500/-
		939/2	0.63		
		949	0.18	0.81	1000/-
		1090			
		1093	2.22		2500/-
		1091			
		1079			
		921	1.00		
		913	3.00	4.00	4000/-
		920	1.00		1000/-
		921	1.00		
		912/1	1.59	4.00	5000/-
		913/2	4.00		
		915	0.95		
		919	2.05	3.00	4000/-
		915	3.00		
		921	1.00	4.00	5000/-
		915			
		920			
		921	4.00		5000/-
		913/2			
		913/3			
		920	1.07		
		913/2	2.93	4.00	5000/-
		1244	0.83		
		1245	0.05	1.47	
		44	0.59		2000/-
		1228	1.91		2000/-
		1035	0.87		
		1036	1.19	2.06	2500/-
		1132/2	1.00		1000/-
		1132/2	1.00		1000/-
		1094			
		1095	0.96		1000/-
		1094			
		1095	0.96		1000/-
		1278			
		1269	0.36		1000/-
		1268			
		1278	0.22		1000/-
		1278			
		1269	1.12		1500/-
		1268			
		1247			
		1250			
		1251	1.58		2500/-
		1252			
		1253			
		1247			
		1250			
		1251	1.58		2500/-
		1252			
		1253			
		1078			
		1076	0.69		1000/-
		1076			
		1078			
		1282/3	2.20		3000/-
		1036			
		1071			
		1078	0.69		1000/-
		1091			
		1034	0.24		
		1035	1.81	2.10	
		1036	0.03		2500/-
		1229	0.62		
		1232	1.18	1.80	2000/-
		1342	0.76		1000/-
		1276			
		1286	0.87		1000/-
		1266			
		1267			
		916	0.64		
		917	2.24	2.88	3000/-
		916	1.03		
		895	0.45	2.87	
		913/1	1.39		
		1031	1.02		3000/-
		951	0.25		1000/-
		44	1.51		2000/-
		1092	0.97		
		1093	1.02	2.64	
		1095	0.65		3000/-
		1243	0.87		
		1244	0.86	3.23	4000/-
		44	0.16		
		45	1.34		
		1030	0.80		
		1041	0.07	0.87	1000/-
		1100	0.65		
		1097	1.49	2.14	2500/-
		1266/2	0.13		
		1268	0.53	0.66	1000/-
		1094	0.37		
		1095	0.59	0.96	1000/-
		1094	0.10		
		1097	0.84	1.84	2000/-
		1088	0.54		
		1087	0.36		
		1108	1.01		1000/-
		1224	0.48		
		1225	0.70	1.18	2000/-
		1227	0.73		
		1233	0.17	1.00	
		1234	0.10		1000/-
		1269	0.44		1000/-
		1030	1.10		1000/-
		1261/1	0.30		
		1261/2	0.77	1.33	2000/-
		1263	0.26		
		1276	0.42		
		1286/1	0.20	0.87	1000/-
		1266/1	0.25		
		1247	0.64		
		1250	0.43	1.59	
		1251	0.52		2000/-
		1040	0.50		1000/-
		1040	1.56		2000/-
		1251			
		1252			
		1253	1.27		1500/-
		1262			
		1263			
		1253	0.56		1000/-
		1069	0.54		
		1102	0.62	1.16	1500/-
		1078	0.11		
		1079	0.85	1.49	2000/-
		1080	0.53		
		1276	1.00		1000/-
		1068	1.31		
		1070	1.38	3.00	5000/-
		1071	0.31		
		1030	0.20		
		1034	0.13	0.33	1000/-
		1243	2.00		2000/-
		943	1.44		
		949	0.78	2.22	2500/-
		1030			
		1102			
		1033	1.55		2000/-
		1034			
		1033	0.33		
		1036	0.20	0.53	1000/-
		1034	1034		
		1033	1033	1.12	1000/-
		1223	0.41		
		1231	0.55		
		1230	1.19	2.78	3000/-
		1229	0.63		
		1236	0.86		1000/-
		950/4	0.25		1000/-
		1107	1.01		
		1096	0.16	1.17	1500/-
		1096	0.90		1000/-
		1098/1	0.95		1000/-
		1034	1.50		1500/-
		1234	1.75		2000/-
		1068	1.00		1000/-
		778	0.78		
		779/1	7.50	15.31	1,00,000/-
		779/2	0.36		
		779/3	6.58		
		782/1	0.27		
		782/2	13.06		
		793	1.49		
		783	0.50	16.20	1,00,000/-
		792/1	0.30		
		799/1	0.26		
		797/1	0.32		

సం/- T. బాపిరెడ్డి, పరిపాలనాధికారి, శ్రీ స్వామి హథీరాంజీ మఠము, తిరుపతి

కూటమి అధినేతల చిత్రపటాలకు పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఆర్సీ మునికృష్ణ, ఊకా విజయకుమార్, జేబీ శ్రీనివాస్, పులుగోరు, మహేష్ యాదవ్

తిరుపతి, జూన్12(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం తిరుపతిలో టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. రేణిగుంట రోడ్డులోని తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయకులు ఊకా విజయ్‌కుమార్, శ్రీధర్ వర్మ, జేబీ శ్రీనివాస్, పులుగోరు మురళీకృష్ణ, మహేష్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, కృష్ణ యాదవ్, ఊట్ల సురేంద్ర నాయుడు, యశ్వంత్ రెడ్డి, సుబ్బు యాదవ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు



కేక్ కట్ చేస్తున్న సుగుణమ్మ, టీడీపీ నేతలు

తిరుపతి, జూన్12(ఆంధ్రజ్యోతి) : ఏపీజీబీసీ చైర్మన్, టీడీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో టౌన్‌క్లబ్ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం సంబరాలు జరిగాయి. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఐదేళ్ల రాక్షస పాలన నుంచి ప్రజలు ఏడాదిగా ఉపశమనం పొందారని సుగుణమ్మ చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయకులు సురా సుధాకర్ రెడ్డి, దంపూర్ భాస్కర్ యాదవ్, మన్నెం శ్రీనివాసులు, విజయలక్ష్మి, ఆర్సీ శ్రీనివాసులు, ముని శేఖర్ రాయల్, ఊట్ల సురేంద్ర నాయుడు, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె



నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

తిరుపతి(వైద్యం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): స్విమ్స్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె బాట తప్పదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం స్విమ్స్ అత్యవసర విభాగం ముందు నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ అధికారులు చేసిన తప్పిదానికి కార్మికులు రెండేళ్లుగా తక్కువ వేతనాలకు పనిచేయాల్సి వస్తోందన్నారు. ఈ విషయంపై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఈనెల 18వ తేదీలోపు పరిష్కరించకపోతే సమ్మెకు వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, సూరి, వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

యోగాభ్యాసంతో శారీరక దృఢత్వం



మాట్లాడుతున్న రిజర్వు ఏఎస్పీ శ్రీనివాసరావు

తిరుపతి (నేర విభాగం), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): యోగాభ్యాసం ద్వారా శారీరక దృఢ త్వం కలుగుతుందని రిజర్వు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తిరుపతి పోలీసు పెరేడ్ గ్రౌండులో గురువారం జిల్లా పోలీసు శాఖ, శాంఖ్య యోగా, యోగ విజ్ఞానం, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఇందిరాగాంధీ రాష్ట్రీయ కళా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో దశ దిన యోగా శిక్షణా శిబిరం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా విధుల్లో ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని తెలిపారు. రీజనల్ డైరెక్టర్ రాఘవన్, ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ రక్షక భటులకు యోగా రక్షణ కవచంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, రిజర్వు ఆర్‌ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

వైకుంఠం క్యూకాంప్లెక్సు 3 నిర్మాణం చేపట్టండి

తిరుపతి(జీవకోన), జూన్ 12(ఆంధ్రజ్యోతి): తిరుమలకు పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా వైకుంఠం క్యూకాంప్లెక్సు-3 నిర్మాణం చేపట్టాలని బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. ఎప్పటికప్పుడు రద్దీని దృష్టిలో పెట్టుకుని 14వేల మంది భక్తులు కూర్చునే విధంగా 1980వ సంవత్సరంలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 నిర్మించారని, తర్వాత వైకంఠం క్యూకాంప్లెకు-2 నిర్మాణం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం క్యూకాంప్లెక్సు 3 నిర్మాణం చేపట్టాల్సిన అవసరం వచ్చిందని, పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసి అమల్లోకి తీసుకురావాలని ఒక ప్రకటనలో కోరారు.

భూమిని ఆక్రమించి మాపై దాడి చేస్తున్నారు

తిరుపతి(వైద్యం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): 60 సెంట్ల సాగుభూమిని లీజుకు తీసుకొని అందులో అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఇదేమని అడిగేందుకు తమపైనే దాడికి పాల్పడుతున్నారని తిరుచానూరుకు చెందిన రైతులు నాగిరెడ్డి, ఆయన కుమారులు రమేష్‌రెడ్డి, గంగిరెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ తిరుచానూరు పరిధిలో తమకున్న 16 ఎకరాల భూమిలో 60 సెంట్లను ఇద్దరు వ్యక్తులు లీజుకు తీసుకున్నారని, ఇప్పుడు ఆ భూమిలో విగ్రహాలు పెట్టి గుడి నిర్మాణం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇదేమని అడిగేందుకు తమపై రౌడీలతో దాడులకు పాల్పడుతున్నారని, ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నా పట్టించుకోరా?

తిరుపతి(వైద్యం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): పేరూరు పంచాయతీ పరిధిలో 98 సెంట్ల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని పేరూరు సర్పంచి దామినేడు కేశవులు పేర్కొన్నారు. వైసీపీ నేతలతో కలిసి ఆయన గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న ప్రభుత్వ భూమిని కూటమి నేతల సహకారంతో కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. జిల్లా అధికారులు దీనిపై విచారణ జరిపి, ఇళ్లు లేని పేదలకు పంచిపెట్టాలని కోరారు.

సచివాలయాల కార్యదర్శుల బదిలీ

తిరుపతి అర్బన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మంగళం పరిధిలోని మూడు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. రణదీరపురం కార్యదర్శి కె.నాగరాజులు తిరుపతిరూరల్ రామిరెడ్డిపల్లికి, చంద్రగిరి మండలం పిచ్చినాయుడుపల్లి కార్యదర్శి ఈ.బేబీరాణి రణదీరపురానికి బదిలీ అయ్యారు. మంగళం 2 కార్యదర్శి కె.లావణ్య శ్రీకాళహస్తి రామలింగాపురానికి, రామచంద్రాపురం మండలం సొరకాయలపాళెం నుంచి ఎ.మనోజ్‌కుమార్ మంగళం 2కు వచ్చారు. సప్తగిరి కాలనీ సచివాలయ కార్యదర్శి జయశంకర్ తిరుపతి రూరల్ గొల్లపల్లికి, ఎర్రావారిపాళెం నెరబైలు కార్యదర్శి శశిభూషన్ ఇక్కడికి వచ్చారు. తిరుమలనగర్, శెట్టిపల్లి గ్రామ సచివాలయాల కార్యదర్శిగా మురళి కొనసాగుతున్నారు.



గజ వాహనంపై ప్రసన్నుడు

వడమాలపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వడమాలపేట మండలం అప్పలాయగుంటలో ప్రసన్నవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం హనుమంత, రాత్రి గజ వాహనంపై ఉత్సవర్లు ఊరేగారు. ఉదయం నిత్యకైంకర్యాలు ముగిశాక. కోదండ రాముడి అలంకారంలో స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం పద్మావతి, ఆండాళ్ సమేత ప్రసన్న వేంకటేశ్వరుడికి నూతన పట్టువస్త్రాలు ధరింపచేసి వసంతోత్సవాన్ని నిర్వహించారు. ఉభయ దేవేరులతో పాటు దేవదేవుడిపై అర్చకులు పసుపు నీళ్లు చల్లుతూ గోవింద నామాలు పఠించారు. రాత్రి గజ వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరుడు మాడవీధుల్లో ఊరేగారు. డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, కంకణభట్టార్ తిప్పయ్యఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



→ హనుమంతు వాహనంపై స్వామివారు - గజవాహనం అధిరోహించిన వెంకటేశ్వరుడు ←

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 4 షెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 4 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

మంగళవారం హుండీ ఆదాయం: రూ.3.49 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 79,296

తలనీలాలు సమర్పించినవారు: 33,511



గంగమ్మకే శఠగోపం!

● ఫేక్ ఉత్తర్వులతో ప్రమోషన్లు ● వైసీపీ హయాంలో జరిగిన నకిలీ కథ ● ఐదుగురిపై సస్పెన్షన్ వేటు, క్రిమినల్ కేసు ● బలిపశువులుగా భజంత్రీలు ● పరారీలో కంప్యూటర్ ఆపరేటర్

తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో భజంత్రీలుగా పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందిని వైసీపీ అధికారంలోని కొందరి చర్య వలన బలిపశువులగా మారారు. దేవదాయశాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చాయంటూ పదోన్నతి కల్పించేసి వారి కళ్లల్లో నింపిన ఆనందాన్ని మూన్నాళ్ల ముచ్చటగా మార్చారు. కమిషనర్ పేరిట వచ్చిన పదోన్నతి ఉత్తర్వులు ఫేక్ అని తేలడంతో ఐదుగురిపై సస్పెన్షన్ వేటు పడింది. క్రిమినల్ కేసూ నమోదైంది.

\- తిరుపతి ఆంధ్రజ్యోతి

ఉమ్మడి ఏపీలో దేవదాయ, ధర్మదాయ శాఖ పరిధిలోని ప్రధాన ఆలయాల్లో భజంత్రీలు (వాయిద్యకారులను) నియమించాలని 2008లో అప్పటి ప్రభుత్వం భావించింది. ఈక్రమంలో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి 9 మందిని భజంత్రీలు పేరిట నియమించారు. కొంతకాలానికి టైం స్కేల్ ఇచ్చారు. 15 ఏళ్లకు పైగా పనిచేస్తున్నామని, తమను గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 సిబ్బందిగా పదోన్నతి కల్పించాలని పలు సార్లు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇస్తూ వచ్చారు. ఈక్రమంలో కొందరు హామీలు కూడా ఇచ్చారు. ఈ క్రమంలో భజంత్రీలు జి.శివకుమార్ (నాదస్వరం), పి.వెంకటసుబ్బయ్య (డోలు), ఆర్.జయరాం (డోలు) 2022 డిసెంబరు 30న గ్రేడ్1గా పదోన్నతి పొందినట్టు కమిషనరు కార్యాలయం ఉత్తర్వు గంగమ్మ ఆలయ కార్యాలయంలో ప్రత్యక్షమైంది. అప్పుడు ఈవోగా ఉన్న మునికృష్ణయ్య 2023 జనవరి 1న గ్రేడ్-2 కేడర్ కింద విధులు నిర్వహిస్తున్న వీరికి గ్రేడ్-1గా పదోన్నతి ఇచ్చేశారు. అనారోగ్య కారణాలతో 2023 అక్టోబరు 1న ఈవో మునికృష్ణయ్య విధుల్లో ఉండగానే మృతిచెందారు. తమతో పాటు పనిచేసిన ముగ్గురికి పదోన్నతి రావడంతో మరికొంతమంది ప్రయత్నించారు. మునికృష్ణయ్య మృతి తర్వాత ఈవోగా వచ్చిన మమత టేబుల్‌పై దేవదాయ శాఖ కమిషనర్ నుంచి వచ్చినట్టు మరో ఉత్తర్వు కనిపించింది. భజంత్రీగా ఉన్న పి.అయ్యప్పను రికార్డు అసిస్టెంట్‌గా, పి.రెడ్డెమ్మ (నాదస్వరం)ను గ్రేడ్-1గా పదోన్నతి ఇస్తున్నట్టు సదరు ఉత్తర్వులో ఉంది. అయితే ఈవో ఉత్తరు కాపీని ముందు, వెనుక చూడకుండా ముందు ఈవో ఇచ్చారు కదా అని వీరికీ పదోన్నతి ఇచ్చేశారు.

ఫేక్ అని బయట పడిందిలా..

'భజంత్రీని రికార్డు అసిస్టెంట్‌గా ఎలా ఇస్తారని? దీనిపై విచారించి చర్యలు తీసుకోకపోతే ఆలయం వద్ద ఆందోళన చేస్తాం' అనే సారాంశంతో ఈ ఏడాది ఏప్రిల్‌లో దేవదాయశాఖ ఆర్జేసీకి ఎవరో వాట్సప్‌లో మెసేజీ పంపారు. తనకు వచ్చిన మెసేజీని ఏప్రిల్ 23న గంగమ్మ ఆలయ ఈవో జయకుమార్‌కు పంపి.. సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆర్జేసీ ఆదేశించారు. దీనిపై ఈవో విచారణ చేపట్టారు. కార్యాలయంలో ఉన్న ఉత్తర్వులు.. కమిషనర్ కార్యాలయంలో లేకపోవడం, కేవలం వాట్సప్, మెయిల్లో ఉత్తర్వులు వచ్చినట్టు ఉండడం, వాటి ఆధారంగా అప్పటి ఆలయ ఈవోలు మునికృష్ణయ్య, మమత వీరికి పదోన్నతలు ఇచ్చినట్టు నిర్ధారణ అయింది. ఆ మేరకు ఆయన ఉన్నతాధికారులకు నివేదక పంపారు. దీంతో ఐదుగురు భజంత్రీలను సస్పెండ్ చేసి పోలీసు కేసు పెట్టాలని అధికారులు ఆదేశించారు. కంప్యూటర్ ఆపరేటర్ పి.సి.నవీన్ కృష్ణ కుమార్ మెయిల్లో ఉత్తర్వులు వచ్చాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది వెలుగులోకి వచ్చిన వెంటనే ఆపరేటర్ నవీన్ పరారీలో ఉన్నాడు. అతడిని విచారిస్తే తప్ప అసలు విషయాలు బయటకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. కాగా నకిలీ ఉత్తర్వుల వెనుక తమకెలాంటి ప్రమేయం లేదని భజంత్రీలు వాపోతున్నారు. పదోన్నతలు వచ్చాయని అధికారులు చెబితేనే తమకు తెలిసిందని విలపిస్తున్నారు.



మోగింది బడి గంట

● మొదటి రోజు 20 శాతం మందే హాజరు ● పంపిణీకి సిద్ధంగా పాఠ్యపుస్తకాలు, కిట్లు



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేస్తున్న జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్రావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి. సురేష్.

తిరుపతి(విద్య), జూన్ 12(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు గురువారం పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులు మాత్రం అతితక్కువగానే పాఠశాలలకు హాజరయ్యారు. సుమారు 3 లక్షల మంది విద్యార్థులు తరగతులకు హాజరు కావాల్సి ఉండగా కేవలం 20 శాతం మాత్రమే వచ్చినట్టు విద్యాశాఖాధికారులు వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన తర్వాత రోజుల్లోనే రెండో శనివారం, ఆదివారం ఉండటంతో విద్యార్థులు పెద్దగా రాలేదు. సోమవారం నుంచి పూర్తి స్థాయిలో బడిబాట పడతారని అంచనా వేస్తున్నారు. తొలిరోజు వచ్చిన విద్యార్థులకు యూనిఫాం క్లాత్, పాఠ్య.. నోటుపుస్తకాలు, డిక్షనరీలను సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ జి. సురేష్ పంపిణీ చేశారు. కాగా, ఎన్నడూ లేనివిధంగా పాఠశాలలు పునఃప్రారంభమైన తొలిరోజునే విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామిగ్రి అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లను అధికారులు పాఠశాలలకు చేర్చారు. స్టూడెంట్ కిట్‌లో బ్యాగ్, మూడు జతల యూనిఫాం క్లాత్, బూట్లు, రెండు జతల సాక్సులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీ, బెల్టు ఉంటాయి. నోట్‌బుక్స్, బ్యాగ్‌లు, బెల్టులు, డిక్షనరీలు పూర్తిస్థాయిలో పాఠశాలలకు చేరాయి. యూనిఫారం, బూట్లు మాత్రం కొంతమేరకు ఇంకా సరఫరా కావాల్సి ఉంది.



తిరుపతిలోని ఎంజీఎం స్కూల్ వద్ద విద్యార్థులు

పాఠశాలలకు చేరిన కిట్లు ఇలా

	కావాల్సినవి	చేరినవి	చేరాల్సినవి
నోట్‌బుక్స్	812148	812148	0
బ్యాగ్స్	143330	143330	0
యూనిఫాం	143330	96448	46842
బూట్లు	145464	65595	79869
బెల్టులు	103382	103382	0
డిక్షనరీలు	12550	12550	0

పాఠశాలల వర్గీకరణ:

ఇదివరకు రాష్ట్రంలో మొత్తం 6 రకాల పాఠశాలలు ఉండేవి. కూటమి ప్రభుత్వం దీనిని 9గా విభజించింది. ఆమేరకు పాఠశాలలు, విద్యార్థుల వివరాలివీ

- జిల్లాలో 2,264 ప్రభుత్వ పాఠశాలల్లో 1,42,356 మంది చదువుతున్నారు. , ఫౌండేషనల్ స్కూల్స్ : 1,054
  బేసిక్ ప్రైమరీ స్కూల్స్ : 301
  మోడల్ ప్రైమరీ స్కూల్స్ : 613
  అప్పర్ ప్రైమరీ స్కూల్స్ : 8
  హైస్కూల్స్, హైస్కూల్ ప్లస్‌లు : 262 , ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు : 26

- 803 ప్రైవేటు పాఠశాలల్లో 1,55,784 మంది విద్యార్థులున్నారు.
  ప్రీ ప్రైమరీ : 250 పాఠశాలలు
  అప్పర్ ప్రైమరీ : 138
  సెకండరీ : 290
  హైస్కూల్స్ : 123
  ప్రైవేట్ ఎయిడెడ్ : 2

ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ రూ. 600

పాఠశాలల వర్గీకరణ నేపథ్యంలో జిల్లాలో కొన్ని పాఠశాలలు దగ్గరి ప్రాంతాల్లోని ఇతర పాఠశాలల్లో విలీనమయ్యాయి. దీంతో ఆ ప్రాంతం నుంచి విద్యార్థులు మరో ప్రాంతానికి వెళ్లాల్సి వచ్చింది. ఈ విద్యార్థులను వదిలేయకుండా ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు చెల్లించి మరీ బడి బాట పట్టిస్తోంది. గతంతో పోలిస్తే ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలోని మెర్జ్ చేసిన పాఠశాలలకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ రవాణా భత్యం కింద రూ.600 చెల్లిస్తోంది. ఇలా రవాణా భత్యం చెల్లించాల్సిన విద్యార్థులు జిల్లాలో 11,500 మంది ఉన్నట్టు తెలుస్తోంది.



హాజరు నమోదుకు ఉపాధ్యాయుల కుస్తీ

ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేయండి

● అకడమిక్ క్యాలెండర్‌ను విధిగా పాటించాలి
● పిల్లలతో యోగా చేయించాలన్న డీఈవో

తిరుపతి(విద్య), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా ఈనెల 21 వరకు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేయాలని డీఈవో కేవీఎన్ కుమార్ ఉపాధ్యాయులను గురువారం ఆదేశించారు. పాఠశాలల్లో చేరికలను 100 శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వర్గీకరించిన ప్రకారమే విద్యార్థులను తరగతుల్లో కూర్చోబెట్టాలని సూచించారు. విద్యార్థులకు జారీ చేసిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులు కొత్తగా వెళ్లిన పాఠశాలలకు అందించాలన్నారు. అకడమిక్ క్యాలెండరును తప్పనిసరిగా అనుసరించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, శుభ్రతతో వడ్డించాలన్నారు. సన్న బియ్యంతోనే వండాలని, పాత బియ్యం స్టాక్ ఉంటే వాటిని వాడొద్దని సూచించారు. విద్యార్థులందరిచేత యోగాచేయించాలని, తరగతుల వారీగా యోగాంధ్ర యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించాలని చెప్పారు. లీప్ యాప్‌లో ఉపాధ్యాయులందరూ ఫేసియల్ అటెండన్స్ వేయాలన్నారు.



డీఈఓ కేవీఎన్ కుమార్

● ఘాట్‌రోడ్లలో మరమ్మతులు

నెమ్మదిగా వెళ్లండి!

వాహనదారులకు టీటీడీ హెచ్చరికలు

తిరుమల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల-తిరుపతి ఘాట్‌రోడ్లలో మరమ్మతులు జరుగుతున్నాయని, వాహనదారులు అప్రమత్తంగా వాహనాలను నడపాలని టీటీడీ గురువారం ఓ ప్రకటన ద్వారా హెచ్చరించింది.ఘాట్‌రోడ్లను మూసివేయకుండానే మరమ్మత్తు పనులను త్వరితంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపింది. వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలని, చేరాల్సిన సమయం కన్నా గంట ముందుగా బయలుదేరాలని సూచనలు చేసింది. అత్యవసర సేవలకు టీటీడీ టోల్‌ఫ్రీ 155257ను సంప్రదించాలని పేర్కొంది.

పీజీ సెట్‌కు 86 శాతం హాజరు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వర్సిటీల్లో పీజీ ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలకు 86 శాతం విద్యార్థులు హాజరయ్యారు. 25,688 మంది దరఖాస్తు చేసుకోగా, 22 వేల మంది పరీక్ష రాశారు.ఫలితాలను ఈనెల 25న విడుదల చేయనున్నట్లు కన్వీనర్ వీసీ వేంకటేశ్వర్లు, కో-కన్వీనర్ కె.సురేంద్రబాబు తెలిపారు.

ఆర్టీసీ దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(ఆర్టీసీ), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ జిల్లా పరిధిలో 79 వాణిజ్య దుకాణాలకు టెంటర్లు ఆహ్వానిస్తున్నట్లు డీపీటీవో వెంకటరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోపు పని వేళల్లో ఆయా డిపోల మేనేజర్ కార్యాలయాల్లో దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. తిరుపతి సీబీఎస్‌లోని శ్రీహరి బస్టాండులో 16, శ్రీనివాసం బస్టాండులో 7, కమర్షియల్ కాంప్లెక్స్‌లో 4, ఏడుకొండల బస్టాండులో 2. రేణిగుంట 1, పాకాల 9, భాకరాపేట 4, శ్రీకాళహస్తి 9, ఏర్పేడు 1, పుత్తూరు 2, బాలాయపల్లి 1, వెంకటగిరి 2, వాకాడు 11, సూళ్లూరుపేట 2, నాయుడుపేట 2, తడ1, చిల్లకూరు 2, గూడూరు 2, ఓజిలి 1 ఉన్నాయి.

పీసీసీ చీఫ్ షర్మిల పర్యటన వాయిదా

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో శుక్రవారం జరగాల్సిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల పర్యటన వాయిదా పడింది. అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం కారణంగా ఆమె పర్యటనను వాయిదా వేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన మేరకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీకాళహస్తిలో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం.. కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొనాల్సి వుంది. కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేసుకున్నారు. గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదంతో ఈ సమావేశాలను వాయిదా వేసుకున్నారు.

78 పరిశ్రమలకు సేఫ్టీ అధికారులు

నియామకానికి ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కార్మికులకు ప్రమాదాలు, అనారోగ్యం సంభవించే అవకాశాలున్న 78 పరిశ్రమలలో సేఫ్టీ అధికారులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. వెయ్యి మందికి మించి వర్కర్లు పనిచేస్తున్న పరిశ్రమల్లోనూ, అలాగే 250 మందికి మించి వర్కర్లు పనిచేస్తున్న ప్రమాదకర పరిశ్రమల్లోనూ సేఫ్టీ అధికారుల నియామకానికి గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది.

కామాంధుడి అరెస్టు

పిచ్చాటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పిచ్చాటూరు మండలంలో 15 ఏళ్ల బాలికను మాయ మాటలతో మభ్యపెట్టి అత్యాచారానికి పాల్పడిన కామాంధుడు శేఖర్(55)ను అరెస్టు చేసినట్లు సీఐ రవీంద్ర, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. గత నెలలో జరిగిన ఈ ఘటనపై తన తల్లికి బాలిక వివరించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై పోక్సో. రేప్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఏటీఎం గదిలో నాగుపాము



తిరుమల, జూన్12(ఆంధ్రజ్యోతి): తిరుమలలోని ఎస్వీ మ్యూజియం సమీపంలోని ఓ ఏటీఎం గదిలోకి నాలుగు అడుగుల నాగుపాము ప్రవేశించింది. అక్కడి సిబ్బంది గుర్తించి బయటకు పరుగు తీశారు. వీరి సమాచారంతో పాములు పట్టే టీటీడీ ఉద్యోగి భాస్కర్‌నాయుడు చేరుకుని పామును పట్టుకున్నాడు. వాసవి భవనంలోని స్టోర్‌లో కూడా సుమారు ఐదు అడుగుల పొడవైన జెర్రిపోతు పాము చొరబడింది. దీనిని కూడా ఆయన చాకచక్యంగా పట్టుకున్నారు. ఈరెండు పాములను అడవిలో విడిచిపెట్టారు.

\- తిరుమల, ఆంధ్రజ్యోతి

హత్యాయత్నం కేసులో నిందితురాలి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), జూన్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో బుధవారం జరిగిన హత్యాయత్నం ఘటనలో నిందితురాలిని గురువారం అలిపిరి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ నాగార్జున రెడ్డి కథనం మేరకు.. సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన గీత, ఆమె కుమారుడు హేమకుమార్ జనవరిలో నెల్లూరుకు చెందిన కుమారికి ఎంబ్రాయడరీ మిషన్‌ను రూ.4 లక్షలకు విక్రయించి డబ్బు తీసుకున్నారు. నెలలు గడచినా ఎంబ్రాయడరీ మిషన్ ఇవ్వలేదు. దీంతో పలుసార్లు గీతను అడిగారు. ఈ క్రమంలో రూ3.40 లక్షలు తిరిగి ఇచ్చేశారు. మిగిలిన రూ 60 వేలు మాత్రం ఇవ్వకుండా తిప్పుకొంటున్నారు. దీంతో గీత ఇంటికి కుమారి వచ్చి డబ్బుల విషయమై గొడవ పడ్డారు. అదే సమయంలో హేమకుమార్ బయటకు వచ్చి కుమారితో మాట్లాడుతుండగా.. ఆమె తన వెంట తెచ్చుకున్న పెట్రోలును తల్లీ కొడుకుపైన పోసి లైటర్ వెలిగించారు. అక్కడ్నుంచి తప్పించుకుని పరారయ్యారు. గీత, హేమకుమార్‌ను మంటల నుంచి స్థానికులు కాపాడి రుయాలో చేర్పించారు. జరిగిన ఘటనపై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితురాలు కుమారిని లెప్రసీ ఆస్పత్రి వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు

నలుగురు ఇరిగేషన్ డీఈలకు పదోన్నతి

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జలవనరుల శాఖలో డీఈలుగా పనిచేస్తున్న నలుగురికి ఈఈలుగా తాత్కాలిక పదోన్నతి లభించింది. పదోన్నతిపై వారిని వేర్వేరు చోట్లకు ప్రభుత్వం బదిలీ చేసింది. తెలుగుగంగ ప్రాజెక్టు నాయుడుపేట సబ్ డివిజన్‌లో డీఈగా పనిచేస్తున్న వి.గజేంద్రరెడ్డి ఈఈగా పదోన్నతిపై నెల్లూరు 2వ ఎస్‌టీ డివిజన్‌కు బదిలీ అయ్యారు. తెలుగు గంగ ప్రాజెక్టు శ్రీకాళహస్తి క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ డీఈ ఎస్.వేణుగోపాల్ ఈఈగా నంద్యాల ఎస్ఆర్‌బీసీ రెండవ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీరుగా బదిలీ అయ్యారు. కడప హైడ్రాలజీ డివిజన్ పరిధిలో తిరుపతి సబ్ డివిజన్‌కు డీఈగా వున్న టి.సురేంద్ర రెడ్డి ఈఈగా పదోన్నతి మీద కడప జిల్లా పులివెందుల జీఎన్ఎస్ఎస్ 7వ డివిజన్‌కు బదిలీ అయ్యారు. తెలుగుగంగ ప్రాజెక్టు శ్రీకాళహస్తి 3వ సబ్ డివిజన్‌లో డీఈగా పనిచేస్తున్న పి.చిన్మయలింగం ఈఈగా పదోన్నతిపై కడప కన్‌స్ట్రక్షన్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీరుగా బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది డీఈలకు పదోన్నతులు లభించగా వారిలో నలుగురు జిల్లాకు చెందిన వారు. ఈ మేరకు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

టీటీడీ ప్రాణదానం ట్రస్టుకు రూ.10 లక్షలు



అదనపు ఈవోకు చెక్కు అందజేస్తున్న లోకేష్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి

తిరుమల/నాయుడుపేట, జూన్12(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.10 లక్షలు విరాళంగా అందింది. నాయుడుపేటకు చెందిన పోతిరెడ్డి లోకేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి ఈ విరాళం చెక్‌ను తిరుమలలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. వారి వెంట వై.రాఘవేంద్ర ఉన్నారు.

ఆగస్టు 15 నుంచి మహిళలకు
ఉచిత బస్సు ప్రయాణం



తిరుమల, జూన్12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మహిళలు ఎదురుచూస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మొదలువుతుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారిని గురువారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా 'తల్లికి వందనం' కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తున్నారన్నారు. శ్రీవారి ఆశీస్సులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా రైతులకు ఉండాలని ప్రార్థించానన్నారు.

జాతీయ స్మారకాలుగా గొట్టిప్రోలు, చింతకుంట!



● కేంద్రం చర్యలు చేపట్టిందన్న డాక్టర్ వీరాంజనేయులు

నాయుడుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండలంలోని గొట్టిప్రోలు, కడప జిల్లాలోని చింతకుంటను జాతీయ స్మారకాలుగా గుర్తించేందుకు కేంద్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ చర్యలు చేపట్టిందని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చింతకుంట, గొట్టిప్రోలును జాతీయ స్మారకాలుగా గుర్తించాలని ఈ మేరకు ఏప్రిల్ 30వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు. ప్రధానమంత్రి కార్యాలయ సూచన మేరకు కేంద్ర సాంస్కృతిక, పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ బాడీజర్ కడప జిల్లాలోని చింతకుంట ప్రాచీన రాతిచిత్రాలు, తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం గొట్టిప్రోలులో ఉన్న పురాతన సంపదను జాతీయ స్మారకాలుగా గుర్తించేందుకు చర్యలు ప్రారంభించారన్నారు. చింతకుంటలోని ఆదిమానవుల శిలా రేఖాచిత్రాలకు, గొట్టిప్రోలు కోటదిబ్బకు ఘన చరిత్ర ఉందని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పేర్కొన్నారు.



గొట్టిప్రోలులో పురావస్తుశాఖ తవ్వకాలలో బయపడ్డ విగ్రహం, కోటదిబ్బ

బాల కార్మికులను ప్రోత్సహిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి వెంకటనాగ పవన్

గూడూరు అర్బన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): బాల కార్మికులను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోడం జరుగుతుందని ఏడవ అదనపు జిల్లా జడ్జీ వెంకటనాగ పవన్ అన్నారు. గురువారం మండలంలోని చెన్నూరు గ్రామంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 6 నుంచి 14 ఏళ్ల లోపు వయస్సు గల బాల, బాలికలను ఎటువంటి పనుల్లో చేర్చుకోకూడదన్నారు. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం ప్రతిఒక్కరి బాధ్యత అని, బాలల చేత బలవంతంగా పనులు చేయించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తి రాజేష్, న్యాయవాదులు కోటేశ్వరరావు, హరిప్రసాద్, రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం: కురుగొండ్ల



కేక్‌కట్ చేస్తున్న కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిఅయిన సందర్భంగా వెంకటగిరిలోని టీడీపీ కార్యాలయంలో గురువారం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో పులికొల్లు రాజేశ్వరరావు, రామదాసు గంగాధరం, పప్పు చంద్రమౌళిరెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, సీసీ నాయుడు, అవ్వారు సత్యనారాయణ, బీరం రాజేశ్వరరావు, కాపా శ్రీనివాసులు నాయుడు, మంకు ఆనంద్, మల్లారపు బాబు, చంగారావు పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవంలో వెంకటేశ్వరస్వామి

గూడూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాజావీధిలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి రథంలో ఉంచి పూజలు జరిపారు. అనంతరం పట్టణపురవీధుల్లో భక్తులు స్వామివారి రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వ వాహనంపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీకంటి రామమోహన్‌రావు, ఈవో రవికృష్ణ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



డ్రోన్‌ను పంపిణీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

వాకాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని మండల వ్యవసాయశాఖ అధికారిణి దీప అన్నారు. గురువారం వాకాడు సచివాలయం-1లో ఉన్న రైతుసేవా కేంద్రంలో లోకసాయి గ్రూపునకు 80 శాతం రాయితీతో డ్రోన్ అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ రైతులు సులభపద్ధతిలో తక్కువ ఖర్చుతో పంటపొలాలకు పిచికారి చేసుకునేందుకు డ్రోన్‌లను రాయితీపై అందజేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం: కాంగ్రెస్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాబు, పక్కన నాయకులు వెంకటాచలపతి, శేఖర్ తదితరులు

సూళ్లూరుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు అన్నారు. గురువారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంలో వైసీపీ విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. 2014 తరువాత రాష్ట్రంలో కనుమరుగైన కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిల పీసీసీ బాధ్యతలు తీసుకున్న తరువాత బలపడిందన్నారు. ఈనెల 13న వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా జరిగే సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాచలపతి, దేవదానం, జానకిరాము, శేఖర్, పొన్నా చిన్నయ్య, సునీల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంక్షేమంతో కూడిన అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నాయుడుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సంక్షేమంతో కూడిన అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగిస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు కందల కృష్ణారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిఅయిన సందర్భంగా నాయుడుపేట గడియారం సెంటర్‌లో కేక్ కట్ చేశారు. టీడీపీ నాయకులు కామిరెడ్డి అశోక్‌రెడ్డి, పాదర్తి ప్రకాష్, అత్తికాయల సుబ్రహ్మణ్యం, చిరువెళ్ల మునిరాజ, ఆళ్ల రాజారెడ్డి, చిట్టిబాబు, కృష్ణమూర్తి రాజు, వాకిరి వెంకటేశ్వర్లు, నారాయణరాజు, మహదేవయ్య నాయుడు, సులేమాన్, సిరాజ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదం బాధాకరం

వెంకటగిరి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం బాధాకరమని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు. మృతుల ఆత్మకుశాంతి చేకూరాలన్నారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

పినాకిని ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన ప్రమాదం

చిల్లకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓడూరు సమీపంలో పినాకిని ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం మేరకు... గురువారం చెన్నై నుంచి విజయవాడ వెళుతున్న పినాకిని ఎక్స్‌ప్రెస్ ఓడూరు రైల్వేస్టేషన్ సమీపంలోకి రాగానే ఆవు దూడ అకస్మాత్తుగా పట్టాలపైకి రావడంతో రైలు వాటిని ఢీకొంది. దీంతో రైలు ఇంజన్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. రైల్వే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టడంతో అర్ధగంట ఆలస్యంగా ఎక్స్‌ప్రెస్ బయలుదేరింది. ఈ ప్రమాదంలో ఆవుదూడ అక్కడికక్కడే మృతిచెందాయి.

రేషన్ బియ్యం స్వాధీనం

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాత శివాలయం వీధిలో అక్రమంగా తరలిస్తున్న 50బస్తాల రేషన్ బియ్యాన్ని ఎస్‌ఐ ఆదిలక్ష్మి స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం పాత శివాలయంవీధిలో తనిఖీలు నిర్వహించగా రమేష్ ఇంటి నుంచి మినీవ్యాన్‌లో రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా అగ్రహారపేట, కోళ్లఫారం, ఆవనీ అపార్ట్‌మెంట్, శ్రీకాళహస్తి బైపాస్‌రోడ్డు, రాజగోపాలపురం, శ్రీరామ్‌నగర్‌కాలనీ, అశోక్‌నగర్, జువ్వలపాళెం, విన్నమాల తదితర ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆ శాఖ పట్టణ ఏఈ శివకృష్ణ తెలిపారు.

భూ ఆక్రమణలపై చర్యలు

ఓజిలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎక్కడైనా భూ ఆక్రమణలు జరిగితే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పద్మావతి అన్నారు. మండలంలోని ఆరిమేనిపాడు, పరిసర ప్రాంతాల్లో ఇటీవల జరిగిన భూ ఆక్రమణలపై ఆమె మాట్లాడారు. ప్రభుత్వ, బంజరు, గ్రామనత్తం భూముల ఆక్రమణకు పాల్పడితే పోలీసు కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఆయా గ్రామాల పరిధిలోని వీఆర్వోలు భూ ఆక్రమణలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేకించి నిషేధిత బోర్డులు పెట్టిన ప్రాంతాల్లో ఆక్రమణలు కొనసాగితే కఠినంగా వ్యవహరిస్తామని తహసీల్దారు స్పష్టం చేశారు.

అదృశ్యంపై ఫిర్యాదు

వెంకటగిరి టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బంగారుపేటకు చెందిన కవిత(19) రెండు రోజులుగా కనిపించడం లేదని తల్లిదండ్రులు గురువారం ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ భవాని తెలిపారు. అదే విధంగా దొమ్మరాపాళెం గ్రామానికి చెందిన కృష్ణయ్య(75) కనిపించడం ఆయన కుమారుడు రాంబాబు ఫిర్యాదు చేశారు.

యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

అడుగంటుతున్న భూగర్భజలాలు



కప్పగుంటకండ్రిగ సమీపంలో స్వర్ణముఖినదిలో ట్రాక్టర్లకు ఇసుక నింపుతున్న అక్రమార్కులు

పెళ్లకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ముమ్మారెడ్డిగుంట నుంచి తాళ్వాయిపాడు వరకు సుమారు 20 కిలో మీటర్ల పొడవున స్వర్ణముఖినది ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల విలువ చేసే ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా భారీ యంత్రాలను ఉపయోగించి తోడేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. ముఖ్యంగా ముమ్మారెడ్డిగుంట, పుల్లూరు, కలవకూరు, చింతపూడి, కప్పగుంటకండ్రిగ, చావాలి, చెంబడిపాలెం, పెన్నేపల్లి, తాళ్వాయిపాడు తదితర గ్రామాల వద్ద స్వర్ణముఖినదిలో భారీ ఎత్తున ఇసుకను తవ్వి తరలించడంతో అక్కడ పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఇటీవల చింతపూడి గ్రామ సమీపంలోని నదిలో తాగు, సాగునీటి బోరు బావులు వద్ద హిటాచీలను ఉపయోగించి ఇసుక త్వకాలు జరుపుతుండగా రైతులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రైతులకు వాహనదారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయకపోతే భూగర్భజలాలు రోజురోజుకు అడుగంటిపోయి నీటి కష్టాలు ఏర్పడే ప్రమాదం ఉంది.

సుపరిపాలనతో ప్రజల్లో సంతోషం: పాశిం





విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ - హాజరైన నాయకులు, జనసందోహం

గూడూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన అంతమై... సుపరిపాలనకు నాందిపలికిన తొలి వసంతం ప్రజల్లో సంతోషాన్ని నింపిందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యం లో పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఆస్పత్రి రోడు మీదుగా టవర్‌క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అరాచకపాలన సాగించడంతో అన్నివర్గాల ప్రజలు అవస్థలు పడ్డార న్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు సుపరిపాలన అందిస్తూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసింద న్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో అన్నక్యాంటీన్లు, దీపం పథకం, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరిచిందన్నారు. గురువారం తల్లికి వందనం పథకా నికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టార న్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో గూడూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తానని సునీల్ కుమార్ అన్నారు. అలాగే గూడూరు నియోజక వర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేసేందుకు, ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. అనంతరం పట్టణంలోని రూ.5.13 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తానంకి నానాజీ, శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్‌రహీం, ఆరికట్ల మస్తాన్ నాయుడు, మట్టం శ్రావణి, లీలావతి, కిషోర్‌నాయుడు, వెంకటేశ్వర్లు రెడ్డి, సర్వోత్తమరెడ్డి, మధు సూదన్‌రెడ్డి, బిందురెడ్డి, దయాకర్, బాలకృష్ణమ నాయుడు, పురుషోత్తంరెడ్డి, ముని గిరీష్, పేటేటి చంద్రనీల్ పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం

సూళ్లూరుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణం గణపతినగర్ అంగన్ వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ అధికారిణి జ్యోతికిరణ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్ష రాభ్యాసం చేయించారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: విజయశ్రీ



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, పక్కన టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, రమేష్, ఏజీ కిషోర్ తదితరులు

సూళ్లూరుపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలోని రైల్వేగేటు వద్దనున్న టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంస పాలనకు స్వస్తి పలికి ఏడాది అయ్యిందన్నారు. తమ ప్రభుత్వం ఏడాదిలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచారని, పాఠశాల ప్రారంభం రోజునే తల్లికి వందనం నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో అధికారులు, నాయకులు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, నాయకులు చిట్టేటి పెరుమాల్, గాడి నారాయణరెడ్డి, సుబ్రహ్మమణ్యం, కొక్కు శంకరయ్య, వెంకట సుబ్బయ్య, అలవల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో పట్టాలెక్కిన అభివృద్ధి: నెలవల



టీడీపీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): గాడితప్పిన వ్యవస్థలను చక్కదిద్ది కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పట్టాలెక్కించిందని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం నాయుడుపేట టీడీపీ కార్యాలయంలో నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులతో కలసి భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో ఏడాది పాలనలో ప్రజా సంక్షేమమే పరమావధిగా, అభివృద్ధే లక్ష్యంగా కృషి చేశారన్నారు. ప్రజా రాజధాని అయిన అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తన అపార అనుభవంతో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను రప్పించడంతో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి అమలుపరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, పెనల కిషోర్‌బాబు, రఫీ, నెలవల రాజేష్, మైలారి రాజశేఖర్, నిత్య కృష్ణారెడ్డి, సంచి కృష్ణయ్య, సుధీర్‌రెడ్డి, ముత్యాలయ్య, అవధానం సుధీర్, పొట్లపూడి రాజేష్, చెంచయ్య, ప్రసాద్‌నాయుడు, పల్లమాల రామిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

బాలాయపల్లి, 12(ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మోమిడి ఆయుష్ వైద్యాధికారి, యోగాంధ్ర మండల పర్యవేక్షణ అధికారి డాక్టర్ శేఖర్ అన్నారు. గురువారం మండలంలోని వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధన చేయడం వల్ల మానసిన ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత, వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరుణకుమారి, డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రాజు, మునీంద్ర, దయాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు

గూడూరు అర్బన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామలింగాపురం గ్రామంలో గురువారం తిరుపతి వెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (సిమ్స్) ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా సులభంగా నయం చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సల్మా, లీలాకృష్ణ, పద్మావతి, చైతన్యభాను, సిబ్బంది నాగేశ్వర్‌రెడ్డి, శశికళ పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్ల పంపిణీ

నాయుడుపేట టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎల్‌ఏ సాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను ప్రధానోపాధ్యాయురాలు మీనాకుమారి అందజేశారు. కార్యక్ర మంలో విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు రామమోహన్, గడదాసు వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, జీవీ నాయుడు, సుభాష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

కోట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చెందోడులో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. తమ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన చేస్తున్నారని, విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారని ఉపాధ్యాయులు చెప్పారు. విద్యార్థులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు.

పుత్తూరు వార్తలు

అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఏడాది



కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య తదితరులు

పుత్తూరు అర్బన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం నిర్విఘ్నంగా అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకుందని కూటమి శ్రేణులు పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. గురువారం స్థానిక అన్న క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. పేదలకు పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, దీపం-2 తదితర పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చామన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, బాలాజీ, ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.ధనపాల్, వెంకటేష్, ఏలుమలై, కౌన్సిలర్లు కేశవాచారి, బసంతి, జనసేన కోఆర్డినేటర్ మెరుపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేటలో.....

వడమాలపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వడమాలపేటలో టీడీపీ నాయకులు టపాకాయలు పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అలరిస్తున్న కోలాట ప్రదర్శన



కోలాటం చేస్తున్న కళాకారులు

వడమాలపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అప్పలాయగుంటలో జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాహన సేవల్లో మహిళల కోలాట ప్రదర్శన భక్తులను అలరిస్తోంది. ప్రతిరోజు ఉదయం, రాత్రి వాహన సేవల్లో భక్తి తత్వంతో శ్రీవారిని కీర్తిస్తూ నృత్య భంగిమలతో పదర్శిస్తున్న మహిళల కోలాటాన్ని భక్తులు తన్మయంతో తిలకిస్తున్నారు. తిరుపతికి చెందిన కోలాటాల బృందం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంటోంది.

మద్యం లారీ బోల్తా



బోల్తా పడిన లారీ

వడమాలపేట, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మద్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడిన సంఘటన తిరుపతి-చెన్నై జాతీయ రహదారిలో వడమాలపేట మండలం, తడుకు ఆర్.ఎస్ వద్ద గురువారం చోటుచేసుకుంది. రేణిగుంట గోడౌన్ నుంచి మద్యం లోడుతో విజయపురం మండలానికి వెళుతున్న లారీ తడుకు ఆర్.ఎస్ వద్దకు వచ్చేసరికి టైర్ పంచర్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో రోడ్డుపై వాహనాలు, స్థానికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం, నష్టం లేదని, కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ధర్మారెడ్డి చెప్పారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

పుత్తూరు టౌన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మొక్కలతోనే పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని డాక్టర్ రాజేశ్వరి పేర్కొన్నారు. విజయ్ కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వేపగుంటలో గురువారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు భాగ్యరాజ్, సభ్యులు రామకృష్ణ, దీపక్, భరత్, తిల్లు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులను ఆశీర్వదిస్తున్న సీడీపీవో ప్రమీల

పుత్తూరు అర్బన్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పుత్తూరు ఐసీడీఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కిశోర బాలికలు ర్యాలీ నిర్వహించారు. గొల్లపల్లి వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమానికి సీడీపీవో ప్రమీల హాజరై, చిన్నారులను ఆశీర్వదించారు. రాచపాలెం, రామకృష్ణాపురం, గోపాలకృష్ణాపురం, పిల్లారిపట్టు, పరమేశ్వరమంగళం పరిధిలోని ఆలయాల్లో సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు హాజరై చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించారు.

విద్యార్థులకు విద్యామిత్ర కిట్ల పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న గౌరీశంకరరావు

పుత్తూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం కింద పాఠ్య, నోట్ పుస్తకాలను విద్యాశాఖాధికారులు పంపిణీ చేశారు. జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ గౌరీశంకరరావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు బాగున్నందున ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. పట్టణ పరిధిలోని గేట్ పుత్తూరు, మెయిన్ పాఠశాల, బాలికల పాఠశాలల్లో డిక్షనరీ, పుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. సీఎంవో సురేష్, ఎంఈవో తిరుమల రాజు, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రాజు, భువనేశ్వరి, శశికళ పాల్గొన్నారు.

మరో పాఠశాలలో విలీనం చేయకండి

పుత్తూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ పరిధిలోని చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలను డీప్రమోట్ చేస్తూ మరో పాఠశాలలో చేర్చవద్దని ఆ గ్రామస్తులు గురువారం ఎంఈవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తమ గ్రామ పాఠశాలనే అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ ఎంఈవో తిరుమలరాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆనంద్, మునిరామయ్య, సుబ్బరామయ్య, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

నిమ్మల రామానాయుడికి ముక్కంటి ప్రసాదాలు

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జలవనరులశాఖమంత్రి నిమ్మల రామానాయుడిని గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించి ముక్కంటి ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలవనరుల శాఖకు సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నిమ్మల రామానాయుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విజయోత్సవ ర్యాలీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గన్నవరం నియోజకవర్గంలో ఎన్‌డీయే కూటమి గురువారం చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. వారితో కలిసి కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు

పరశురామేశ్వరాలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుసంధానించండి

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్‌ను గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించి ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరాలయం ప్రపంచంలో మొదటి శివాలయం అని, దీనిని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుసంధానించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే అన్నదానం, అభివద్ధి పనులపై చర్చించారు.

జాతరలో భక్తుల రద్దీ

వరదయ్యపాళెం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): సత్యవేడు గంగమ్మ జాతర సందర్భంగా రెండవ రోజు గురువారం భక్తుల రద్దీ మరింత పెరిగింది. బుధవారం రాత్రి అమ్మవారి పుట్టినిల్లుగా భావించే పెద్ద చాకలి ఇంటి నుంచి సర్వాంగ సుందరంగా అలంకరించి స్థానిక రజకులు వంతులవారీగా తలపై అమ్మవారి విగ్రహాన్ని మోసుకుంటూ పట్టణంలో ప్రతిష్ఠించారు. భక్తులు బారులు తీరారు. గండుదీపం, వేపచీరలతో తరలివచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పట్టణంలో యువకులు వివిధ వేషధారణలో సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ మురళి ఏర్పాట్లు పర్యవేక్షించారు.



అమ్మవారిని దర్శించుకున్న శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి

గంగమ్మను దర్శించుకున్న ప్రముఖులు

శ్రీసిటీ ఎండీ రవీంద్రసన్నారెడ్డి గంగమ్మను దర్శించుకున్నారు. నిర్వాహకులు అడ్వకేట్ గోపీనాథ్ తదితరులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వైసీపీ ఇన్‌ఛార్జి నూకతోటి రాజేష్, పట్టణానికి చెందిన రాజకీయ నేతలు, అధికారులు గంగమ్మను దర్శించుకున్నారు.

ఎంపీడీవోకు సన్మానం

రేణిగుంట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో విష్ణు చిరంజీవి నాయుడు మాచర్లకు బదిలీ కావడంతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది ఆయన్ను గురువారం సన్మానించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రభురావు, ఏవో పిచ్చిరెడ్డి, హర్ష, వాసు, ఝాన్సీ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా షణ్ముగం

బుచ్చినాయుడుకండ్రిగ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయ అధికారిగా షణ్ముగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఏవో నాగలాపురం మండలానికి బదిలీ కావడంతో ఏర్పేడు మండలంలో పనిచేస్తున్న షణ్ముగం ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కేవీబీపురం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని దిగువపూడి గ్రామానికి చెందిన లోకనాథం(37) ఈ నెల 3న ఆత్మహత్యాయత్నానికి పాల్పడి బుధవారం మృతి చెందాడు. ఎస్‌ఐ నరేష్ కథనం మేరకు... లోకనాథం ఇంటి నిమిత్తం సుమారు రూ.10లక్షల వరకు అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చినవారి ఒత్తిడి ఎక్కువ కావడంతో ఈ నెల 3న పురుగుమందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. కుటుంబసభ్యులు లోకనాథంను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



లోకనాథం(ఫైల్‌ఫొటో)

బలిజలను బీసీల్లో చేర్చాలని పాదయాత్ర

ఏర్పేడు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఒంగోలుకు చెందిన సాన ప్రసాద్ రాయల్ బలిజ, తెలగ, కాపులను బీసీల్లో చేర్చాలని చిత్తూరు నుంచి అమరావతి వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర గురువారం మధ్యాహ్నం ఏర్పేడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐటీడీపీ అధ్యక్షులు నైనారు బాలాజీరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న ప్రసాద్

● రేణిగుంట (ఆంధ్రజ్యోతి): బలిజలను బీసీల్లో చేర్చాలని చిత్తూరు నుంచి అమరావతికి చేపట్టిన సాన ప్రసాద్ రాయల్ పాదయాత్ర రేణిగుంటకు చేరుకోవడంతో స్థానిక నాయకులు ఆయన్ను సన్మానించి సంఘీభావం తెలిపారు. బలిజ సంఘం నాయకులు దేవూరి భాస్కర్, త్యాగరాజు, మధు, వేణుగోపాల్, ఈశ్వర్, రాజా రాయల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంటలో భారీ వర్షం

రేణిగుంట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రేణిగుంటలో భారీ వర్షం కురిసింది. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మూగ ఎండ కాస్తూ సాయంత్రం ఒక్కసారిగా అరగంటసేపు భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని కాలువల్లోని మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపైకి పొంగి పొర్లింది.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయండి

ఏర్పేడు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రగతిసంస్థ మండల కోఆర్డినేటర్ శిరీష అన్నారు. ఏర్పేడు మండలం చిందేపల్లి, పంగూరు, అంజిమేడు గ్రామాల్లో బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం పిల్లలకు అవగాహన కార్యక్రమాలతో పాటు ర్యాలీ చేపట్టారు. అనంతరం పిల్లలకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. సిబ్బంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పాపానాయుడుపేట ప్రాజెక్టు పరిధిలోకూడా ప్రగతిసంస్థ సిబ్బంది పలు గ్రామాల్లో అవగాహన కల్పించారు. సుభాష్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంపై మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రేణిగుంట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు అర్బన్ పోలీస్‌స్టేషన్ రైటర్ చలపతి తెలిపారు. తిరుపతి ఎస్‌కేడీ నగర్‌కు చెందిన కృష్ణమోహన్ పాతకేసుల్లో నిందితుడని చెప్పారు. మద్యం దుకాణాలు మూసేసిన సమయంలో ద్విచక్ర వాహనంపై తిరుగుతూ మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో బుధవారం రాత్రి రైల్వేస్టాండ్‌లో అరెస్టు చేసి, అతడి వద్ద ఉన్న 31 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గురువారం ఎస్‌ఐ అరుణ్‌కుమార్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాలని తెలిపారు.

శ్రీకాళహస్తి

సత్యవేడు





పిచ్చాటూరు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం, శ్రీకాళహస్తిలో కేక్ కట్ చేస్తున్న బొజ్జల బృందమ్మ, రిషితారెడ్డి తదితరులు

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం

● ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలనను కొనసాగిస్తుందని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. గురువారం కూటమి ప్రభుత్వ తొలి ఏడాది విజయోత్సవ సభ పిచ్చాటూరు ఎంకేటీ మహల్‌లో ఎమ్మెల్యే సమక్షంలో జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో నారా లోకేష్ చాకచక్యంతో ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం 2 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తల్లికి వందనం పథకం అమలుకు ప్రభుత్వం గురువారం నుంచి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అంతకు ముందు ఏడు మండలాలకు చెందిన కూటమి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు ఏడాది సుపరిపాలనపై సభలో వివరించారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు గోవిందస్వామి, శ్రీనివాసయాదవ్, సెల్వం, సుమాంజలి, రామచంద్రరాజు, పద్దురాజు, జయచంద్ర నాయుడు, సుబ్రహ్మణ్యం, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వేర్వేరుగా వేడుకలు

మండల కేంద్రమైన పిచ్చాటూరులో కూటమి ఏడాది విజయోత్సవ వేడుకలు గురువారం రెండు బృందాలు వేర్వేరుగా నిర్వహించుకున్నాయి. ఎమ్మెల్యే ఆదిమూలం తన బృందంతో ఎంకేటీ కల్యాణ మండపంలో ఏడు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో నిర్వహించుకోగా, మరో వర్గం నాయకులు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇలా రెండు బృందాలుగా విజయోత్సవ సభలు నిర్వహించుకోవడంతో పార్టీ శ్రేణులు సందిగ్ధంలో పడ్డాయి.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన

శ్రీకాళహస్తి (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆకాంక్షలకు అనుగుణగా కూటమి పాలన కొనసాగుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ, సతీమణి రిషితారెడ్డి అన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. బిక్షాల గాలిగోపురం వద్ద 101 టెంకాయలను కొట్టారు. వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా, అభివృద్ధిపరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు విజయకుమార్, నాయకులు కాసరం రమేష్, సుబ్బయ్య, రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సత్రవాడ ప్రవీణ్‌కుమార్, ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, ఈర్ల కిషోర్, భాస్కర్ నాయుడు, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ గాలి బాలాజీ నాయుడు, ఢిల్లీ ప్రతాప్, సుదర్శన్ నాయుడు, చందు తదితరులు పాల్గొన్నారు.

● తొట్టంబేడు మండలం చిన్నసింగమాలలో టీడీపీ మండలాధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాలి మురళి నాయుడు, కమల్ తదితరులు పాల్గొన్నారు.

● బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, నాయకులు మునిచంద్ర నాయుడు, మధు నాయుడు, మునిరాజ, భద్ర, దాము, వీరరాఘవులు, బాబు నాయుడు, మనోహర్, బాలాజీ, వెంకటచలం తదితరులు పాల్గొన్నారు.

● ఏర్పేడు (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఏర్పేడులో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు, నాయకులు బాబు నాయుడు, బొలిరెడ్డి నిరంజన్‌బాబు నాయుడు, హేమాక్షి, కృష్ణప్ప మొదలియార్, అర్జున్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు,

● కేవీబీపురం (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షులు రామాంజుల నాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షుడు గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయకట్టు అధ్యక్షులు రాజారెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు బాబుయాదవ్, పావని, నాగరాజునాయుడు, సర్పంచులు వెంకటేష్, సురేష్‌రెడ్డి, బాలయ్య, కేవీబీపురం బాల తదితరులు పాల్గొన్నారు.







చిన్నసింగమాలలో కేక్ కట్ చేస్తున్న మునిరాజా నాయుడు తదితరులు, బీఎన్‌కండ్రిగలో సంబరాలు చేసుకుంటున్న కూటమి నాయకులు, ఏర్పేడులో వేడుకలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి పూజలు

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మేధో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామివారికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ జలాలతో అభిషేకం నిర్వహించారు. సుగంధ పూలు, స్వర్ణాభరణాలతో విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. పర్వత హారతి, చక్ర హారతి, కుంభ హారతి, మహామంగళ హారతులు ఇచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన టీడీపీ నాయకులు



శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసులకు సంబంధించి పలువురు టీడీపీ నాయకులు గురువారం శ్రీకాళహస్తి న్యాయస్థానానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రస్తుత సీఎం నారా చంద్రబాబును గత ప్రభుత్వం అరెస్టు చేసిన సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచనలతో ఎన్టీఆర్ కూడలివద్ద శాంతియుత నిరసన చేపట్టామన్నారు. ప్రజల తరపున మా గళాన్ని తెలియజేస్తున్న సమయంలో నాటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయంతో తమపై అక్రమ కేసులు పెట్టారన్నారు. చట్టాన్ని గౌరవిస్తూ తాము న్యాయస్థానం ఎదుట హాజరైనట్లు తెలిపారు. కోర్టుకు హాజరైన వారిలో టీడీపీ నాయకులు కాసరం రమేష్, అక్కింతల కృష్ణయాదవ్, వినయ్, బషీర్, జగదీశ్వరరెడ్డి, బాలాజీ, కృష్ణమనాయుడు, పసల రామకృష్ణ, సుజిత్‌రెడ్డి, లక్ష్మణ్, రాజేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కిట్ల అందజేత

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న స్టూడెంట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు విజయకుమార్ నాయుడు, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

● బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్రలో భాగంగా నూతన విద్యా సంవత్సరంలో కొత్త పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, ఇతర వస్తువులను ప్రధానోపాధ్యాయురాలు వాణి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్‌బాబు, నాదెండ్ల మురళి, లక్ష్మయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

● రేణిగుంట (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నస్వామిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర కిట్లను గురువారం పంపిణీ చేశారు. విద్యా కమిటీ చైర్మన్ షర్మిల, సభ్యుడు, టీడీపీ నాయకుడు నాదమునిరెడ్డి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.

15 మంది పంచాయతీ సెక్రటరీల బదిలీ

రేణిగుంట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సెక్రటరీలు సొంత మండలాల్లో పనిచేస్తుండడంతో గ్రేడ్లు డివిజన్లు ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగా మండలంలో పనిచేస్తున్న 15 మంది పంచాయతీ సెక్రటరీలకు ప్రమోషన్ రావడంతో సాధారణ బదిలీల్లో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఖాళీ అయిన పంచాయతీ సెక్రటరీ స్థానాలకు వివిధ ప్రాంతాల నుంచి రేణిగుంట మండలానికి బదిలీ అయ్యారు. ఇందులో రేణిగుంట మేజర్ పంచాయతీకి మాధవి, తూకివాకంకు రమేష్ చంద్రబాబు, తండ్లంకు జమీలబి, గుత్తివారిపల్లికి మల్లికార్జున్‌దాస్, శ్రీనివాస ఉదసిపురంకు శంకరయ్య, వేదాళ చెరువుకు శ్రీవాణి, జి.పాళ్యెంకు వెంకటసుబ్బారెడ్డి, కుర్రమంగళంకు మాధవి, మాముండూరుకు దక్షిత, కృష్ణాపురంకు లక్ష్మీనారాయణ, సూరప్పకాశం, కరకంబాడి ఇంచార్జ్ రమేష్‌బాబు పంచాయితీ గ్రేడ్ల డివిజన్ ప్రకారం బదిలీ అయ్యారు.

పెన్షనర్ల సమస్యలు పట్టని ప్రభుత్వం

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా తమ సమస్యల గురించి పట్టించుకోవడంలేదని పెన్షనర్లు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సంఘాధ్యక్షులు వెంకయ్య అధ్యక్షతన పెన్షనర్ల సమావేశం జరిగింది. సత్యనారాయణరావు, జయానందం, ఎల్లప్ప, ప్రసాద్‌రావుసుబ్బారావు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెండ్లిమండపం వద్ద జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోట వినుత ఆధ్వర్యంలో గురువారం డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జనసేన నాయకులు శివకుమార్, గణేష్, నితీష్‌కుమార్, లక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన టీడీపీ నేతలు

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు ఆధ్వర్యంలో తొట్టంబేడు వద్ద రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మిన్నల రవి, మునిరాజాయాదవ్, కోట చంద్రశేఖర్, అమర్‌నాథ్, భాస్కర్, మణి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనలో అనేకమంది సామాన్య ప్రయాణికులు గాయపడి, కొందరు ప్రాణాలు కోల్పోయారన్నారు. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ఎక్స్‌వేదికగా తెలిపారు.

● పిచ్చాటూరు (ఆంధ్రజ్యోతి): గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై ఎమ్మెల్యే ఆదిమూలం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు మృతి చెందారన్న విషయం ప్రచార మధ్యామాల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

పట్టపగలే చోరీ

వరదయ్యపాళెం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టపగలే ఇంటికి వేసిన తాళం పగులగొట్టి చోరీకి పాల్పడిన ఘటన గురువారం జరిగింది. మండలంలోని సీఎల్ఎన్‌పల్లికి చెందిన మునెయ్య గురువారం కూలి పనులకు వెళ్లాడు. భార్య రుక్మిణి ఇంటికి తాళం వేసి గేదెలను మేపడానికి వెళ్లింది. దీనిని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి, బీరువాలో దాచిన సుమారు పది సవర్ల బంగారు నగలు అపహరించాడు. ఇంటికి తిరిగి వచ్చిన భార్యాభర్తలు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వరదయ్యపాళెం ఎస్‌ఐ మల్లికార్జున్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. తిరుపతి నుంచి క్లూస్‌టీం చోరీ జరిగిన ఇంట్లో వేలిముద్రలను సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వైసీపీ మండలాధ్యక్షుడికి సన్మానం

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు వైసీపీ మండలాధ్యక్షుడిగా ఎన్నికైన కోగిల సుబ్రహ్మణ్యంను గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సురేష్, పఠాన్ ఫరీద్, సాధన మున్నారాయల్, శరవణకుమార్, కంఠా ఉదయ్, పులి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న అంజూరు శ్రీనివాసులు

అధిక దిగుబడులపై అవగాహన

రేణిగుంట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాస్ కేవీకే ఆధ్వర్యంలో ఖరీఫ్‌లో అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని గాజులమండ్యం, కరకంబాడి పంచాయతీలో వికసితకృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు రాస్ కేవీకే హెడ్ డాక్టర్ శ్రీనివాసులు, ఐసీఆర్ మంజునాథ్, డీఆర్‌సీ వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, పశు శాస్త్రవేత్త అనూష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రానున్న ప్రతి శాఖ అధికారులు తమ తమ శాఖల్లోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు వివరించాలని చెప్పారు. రైతులు, గ్రామ సహాయక వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రేణిగుంట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ యువకుడు గురువారం మృతి చెందినట్లు గాజులమండ్యం ఎస్‌ఐ సుధాకర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాకు చెందిన చందుచారి (19), శివకుమార్ (23) పురోహితం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈనెల 6వ తేదీన హైదరాబాదు నుంచి అరుణాచలంకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా యోగానంద కళాశాల సమీపంలోని వంతెన వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలపాలైన శివకుమార్‌ని చికిత్స నిమిత్తం బంధువులు హైదరాబాదుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎంపీడీవోకు సన్మానం

నారాయణవనం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో గుణశేఖర్ సేవలు అనిర్వచనీయమని జడ్పీటీసీ సుమన్ కుమార్ అన్నారు. నారాయణవనంలో విధులు నిర్వహిస్తూ, నాగలాపురానికి బదిలీ అయిన గుణశేఖర్‌ను గురువారం ఎంపీడీవో కార్యాలయంలో శాలువ కప్పి, పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ ఈవో షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయండి

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆప్కో మాజీ డైరెక్టర్, ఆర్టీసీ మాజీ వైస్‌చైర్మన్ మిద్దెల హరి అన్నారు. తిరుపతి జిల్లా చేనేత ముఖ్య నాయకుల సమావేశం శ్రీకాళహస్తి పట్టణంలోని మిద్దెల హరి కార్యాలయంలో గురువారం జరిగింది. ఆయన మాట్లాడుతూ చేనేత కార్మి యూనియన్ 34సంవత్సరాలుగా చేనేత కార్మికుల కోసం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలోచేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసు, ప్రధాన కార్యదర్శి షణ్ముగవర్మ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటముని తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ నెల 25న సదాశివ కల్యాణ మండపంలో జరిగే తిరుపతి జిల్లా సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తీర్మానించారు.

ఓపెన్ టెన్నిస్‌లో ఎంజీఎం విద్యార్థి ప్రతిభ

శ్రీకాళహస్తి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో జరిగిన ఓపెన్ టెన్నిస్‌లో శ్రీకాళహస్తి ఎంజీఎంకు చెందిన గురు రోహిత్ ప్రతిభ చూపాడు. అండర్ -14 సింగిల్స్‌లో మొదటిస్థానంలో నిలిచి ప్రైజ్ మనీ అందుకున్నాడు. అదే విధంగా డబుల్స్‌తో రన్నర్‌గా నిలిచాడు. గురువారం ఆ విద్యార్థిని ఎంజీఎం విద్యాసంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ అభినందించారు.



రోహిత్‌ను అభినందిస్తున్న మయూర్

సామూహిక అక్షరాభ్యాసం

వరదయ్యపాళెం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని సీఎల్ఎన్‌పల్లి పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో సత్యవేడు సీడీపీవో దేవకుమారి ఆధ్వర్యంలో గురువారం పిల్లలతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.